18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 19 ఏప్రిల్ 2025 | పేజీలు 11

## నూతన విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన కూటమి మంత్రులు..



**రొళ్ల మేజర్ న్యూస్:**
రొళ్ల మండలం రంగనపల్లి వద్ద నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్,జిల్లా ఇన్చార్జ్ మరియు రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రకాష్,బీసీ వెల్ఫేర్ మరియు చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం ఎంపీ,పార్థసారథి, తదితరుల చేతుల మీదుగా మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఆధ్వర్యంలో రైతులకు నిరంతరం విద్యుత్ అందుబాటులో ఉండాలనే సంకల్పంతో నూతన సబ్ స్టేషన్ ను ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ రాష్ట్ర మంత్రులతో పాటు ఎంపీలు,ఎమ్మెల్యేలు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు,నియోజకవర్గ ప్రజలు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




# విద్యుత్ షాక్ అధికారులు

అధికారుల నిర్లక్ష్యంతో అన్నదాతకు అగచాట్లు

ట్రాన్స్ ఫార్మర్లు, కేబుల్ మెటీరియల్ ఇవ్వకపోవడంతో ఎండుతున్న పంటలు

లక్షలు పెట్టి బోర్లు వేసినా.. కరువైన విద్యుత్ సౌకర్యం

సమస్యను చెప్పుకుందాం అంటే చిక్కని ఎస్ఈ సురేంద్రబాబు

02

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్**

దేశానికి వెన్నెముక అయిన అన్నదాతలకు అడుగడుగునా కష్టాలు వెంటాడుతున్నాయి. అన్నదాత అవస్థలు శ్రీ సత్యసాయి జిల్లాలో చెప్పుకోలేని స్థితిలో ఉండిపోయింది. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో .. రైతు రాజు అయ్యే పరిస్థితి లేదు. వీరి నిర్లక్ష్యం వల్ల రైతు కాటికి వెళ్లే పరిస్థితి నెలకొంది. శ్రీ సత్యసాయి జిల్లాలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. లక్షలు అప్పు చేసి బోర్లు వేసినా, అధికారులు విద్యుత్ సౌకర్యం కల్పించకపోవడంతో ఆత్మహత్య శరణ్యం అంటూ రైతులు ఆవేదన చెందుతున్నారు. బత్తలపల్లి మండలం ఈదులుముస్టూరు గ్రామం రైతులు తమకు విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలంటూ గురువారం జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయంకు వచ్చారు.



కూటమి ప్రభుత్వంతోనే

## రాష్ట్ర అభివృద్ధి..

సీఎం చంద్రబాబు నాయుడు పాలన స్ఫూర్తితో అభివృద్ధి సంక్షేమం..

**జిడిపిలో సత్య సాయి జిల్లా ముందుండటం కూటమి ప్రభుత్వ కృషికి నిదర్శనం.**

**మీడియా సమావేశంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వ్యాఖ్యలు.**

**రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు**

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్.**

మడకశిర, మేజర్ న్యూస్: సీఎం చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వ పాలనలో మడకశిర అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కృషి చేస్తున్నారని మంత్రులు తెలిపారు. స్థానిక పట్టణంలోని నూతనంగా నిర్మించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంపు కార్యాలయంలో మిగతా 2లో

సాగులో లేకున్నా... సాగులో ఉన్నట్లు చెప్పేందుకు రాత్రికే మొక్కలు నాటిన వ్యక్తులు


సాగు పర్మిషన్ తెచ్చుకుని ఒకటిన్నర ఎకరా భూమిని స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నాలు

కళ్ళెదుటే కోట్ల రూపాయల భూమి ఆక్రమణకు గురవుతుంటే.. మండల రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారో?

అందులోనే పక్కనే సాగుకు అనుకూలంగా లేని వంక ఫోరం బోకు భూమి దాదాపు ఎకరాకు పైగా ఉంది. అక్కడ రాళ్లు,భూమి హెచ్చుతగ్గులుగా ఉంది. ప్రస్తుతం ఈ పరిసర ప్రాంతాల్లో భూములకు మంచి ధరలు ఎకరా రూ. 80 లక్షల నుంచి కోటి రూపాయిలు వరకు పలుకుతుంది.

**కూడేరు మేజర్ న్యూస్**

# వంకపోరం భూమిపై ఆక్రమణ దారుల కన్ను



జిల్లాలోని కూడేరు మండలం గోటుకూరు పరిసర ప్రాంతాల్లో భూములు ధరలు భారీగా పెరగడంతో సాగులో లేని వంకపోరం భూమిని ఆక్రమించి చదును చేసి ఆ భూమికి సాగు పర్మిషన్ తెచ్చుకుని అమ్ముకు నేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు..

**వివరాల్లోకి వెళ్లితే**

గోటుకూరు గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డుకు సమీపంలో చిన్న చెక్ డ్యామ్‌కు దగ్గర సర్వే నెం.64లో 1.84 సెంట్లు వంకపోరం భూమి ఉంది. అందులో కొంత మేర 30 నుంచి 40 సెంట్ల భూమిలో అదే గ్రామానికి చెంది దళిత రైతు పంట కాలువలకు నీరు వచ్చినప్పుడు వరిపంట వేసుకుని సాగు చేసుకునే వాడు. ఈ భూమికు ఏలాంటి రికార్డులు, సాగు పర్మిషన్లు కూడా ఆ రైతుకు లేవు. మిగతా 03



# జీవితం ఎంతో విలువైనది..

**ఆత్మహత్యలతో ఆగుతున్న యువత...**

**సమస్యలను ఎదుర్కోవడంలో విఫలం**

**చిన్న సమస్యను కూడా పెద్దగా భావించి తనువు చాలిస్తున్న కిశోర కుసుమాలు..**

**ఆత్మహత్య, ఇంటి నుంచి వెళ్లిపోవడం సమస్యకు పరిష్కారం కాదని నిపుణుల సూచన**

**తల్లిదండ్రులు అప్రమత్తత ముఖ్యమని సూచన**

04

## భక్తులకు శీతల పానీయాలు పంపిణీ



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో శ్రీ జనార్ధన వెంకటేశ్వర స్వామి రథోత్సవాన్ని పురస్కరిం చుకుని శుక్రవారం మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా శీతల పానీయాలను పంపిణీ చేశారు. రథోత్సవం సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వేసవి ఉష్ణోగ్రతలు మండుతున్న ప్రస్తుత తరుణంలో భక్తుల ఉపశమనం కోసం ఉచితంగా శీతల పానీయాలను పంపిణీ చేసినట్లు మొలక బాల రామాంజనేయులు తెలిపారు. స్వామి దర్శనం అనంతరం మహిళలు, చిన్నారులు తదితరులకు శీతల పానీయాలను అందజేశారు. ఉచితంగా శీతల పానీయాలు పంపిణీ చేసిన మొలక బాల రామాంజనేయులు, దిలీప్, వడ్డే సీనకు భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## గుడ్ ఫ్రైడే సందర్భంగా ఘనంగా బైబిల్ లేఖనాల పరిశోధన సదస్సు



రాయదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : గుడ్ ఫ్రైడే సందర్భంగా కెవిసీసీ మినిస్ట్రీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాయదుర్గం పట్టణంలో గల కింగ్ ఆఫ్ సాలేమ్ క్రైస్ట్ చర్చిలో ( శుభ శుక్రవారం) బైబిల్ లేఖనాల పరిశోధన సదస్సు పాస్టర్. జె. కిరణ్ కుమార్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సదస్సులో బైబిల్ సిలువ సందేశాన్ని హైకోర్టు న్యాయవాది మరియు మానవ హక్కుల నేర నిరోధక సంస్థ చైర్మన్ పాస్టర్. బి రాకేష్ నాయక్ (హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం) తెలియజేసారు. ఈ సదస్సులో సండే స్కూల్ పిల్లలు, స్త్రీల మైత్రి వారు, యూత్ వారు, విశ్వాసులు సిలువ గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో చర్చి అభివృద్ధి మండలి సభ్యులు రాజశేఖర్, మురళి, రామాంజి,చిన్న బాబు, రాజన్న, తదితరులు పాల్గొన్నారు. మరియు భక్తి శ్రద్ధలతో క్రైస్తవులు పాల్గొన్నారు.

## దేవుని మాన్యాలు కౌలుకు బహిరంగ వేలం

పామిడి. మేజర్ న్యూస్: మండల పరిధిలోని వంకరాజుకాలువ గ్రామానికి చెందిన ఆంజనేయ స్వామి చెన్నకేశవస్వామి భైరవస్వాముల దేవాలయాలకు చెందిన భూములను కౌలుకు ఇచ్చుటకు దేవాలయ కార్య నిర్వహణాధికారి ఎ.కృష్ణయ్య శుక్రవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ వేలం కార్యక్రమం 19న శనివారం ఉదయం 11 గంటలకు ఆ గ్రామంలోని ఆ దేవాలయాల ఆవరణంలో కౌలు వేలం నిర్వహిస్తున్నామని,ఆసక్తి కలిగిన రైతులు వేలం కంటే ముందే 500 డిపాజిట్ చేయాలని, పాటలో అధిక డబ్బు పాడిన వారే అర్హులు అన్నారు. మూడు సంవత్సరములకు ఒకసారి వేలం జరుగుతుందని ఆయన తెలిపారు. పంటల యొక్క లాభ నష్టములతో మాకు సంబంధం లేదన్నారు. మధ్యలో వదిలిన డబ్బులు వెనక్కు ఇవ్వబడదు అన్నారు.సరైన కాలంలో పాల్గొని వేలంపాడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## గడేకల్లులో గాలి, వాన బీభత్సం

### నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, చెట్లు





విడపనకల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గడేకల్ గ్రామంలో శుక్రవారం సాయంత్రం గాలి, వాన బీభత్సంగా రావడంతో గాలి, వాన దాటికి గ్రామంలో పలు చోట్ల విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకొరిగాయి. కొన్ని చోట్ల డీపీలు కూలీ పోయాయి. గాలి, వాన ఉధృతికి బోయ వెంకటేష్‌కు చెందిన గాలిమిషన్ తో పాటు రేకుల షెడ్డు కొట్టుకు పోయాయి. ఆర్థికంగా నష్టం వాటిల్లిందని బోయ వెంకటేష్ ఆవేదన వ్యక్తంచేశాడు. రైతులు పండించిన మిరపకాయలు వర్షానికి తడిసి పోయాయి.

## విద్యుత్ "షాక్" అధికారులు

» మొదటి పేజీ తరువాయి

**రైతుల సమస్య ఏమిటంటే**

శ్రీ సత్యసాయి జిల్లా బత్తలపల్లి మండలం ఈదులుముస్తూరులో రైతులు ఆదిలక్ష్మమ్మ, తలారి కాటమయ్య, తలారి లింగప్ప, వెంకటేష్, శివయ్య కష్టాలు వర్ణనాతీతంగా తయారయ్యింది. వారు జిల్లా విద్యుత్ కార్యాలయం చుట్టూ తిరగడం వారి వంతు అయిపోయింది. బోర్లు వేసి విద్యుత్ సౌకర్యం కోసం రెండు సంవత్సరాల క్రితం అంటే 2023లో ఏపీఎస్పీడీసీఎల్ పేరిట ఒక్కో రైతు 45 వేల రూపాయలు చొప్పున డీడీ తీశారు. ఇప్పటి వరకు కూడా విద్యుత్ కనెక్షన్లు ఇవ్వకపోవడం అధికారుల వంతు అయిపోయింది. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు వచ్చినా కేబుల్, మెటీరియల్ రాలేదంటూ ఏఈ శివయ్య కుంటిసాకులు చెప్పడం జరుగుతోంది. రైతులను జిల్లా విద్యుత్ శాఖ అధికారి వద్ద అలాట్మెంట్ తీసుకువస్తే కేబుల్, మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది. దీంతో పంటలు ఎండిపోతున్నాయి అని కన్నీరు పెట్టుకున్నారు. అన్ని పనులు వదులుకొని 70 కిలోమీటర్లు ప్రయాణించి జిల్లా కార్యాలయానికి రావాలంటే కష్టతరంగా మారిందని ఆవేదన చెందారు.



**చిక్కని సూపరింటెండెంట్ ఇంజనీర్**

రైతులు మాత్రం ప్రతిరోజు ఈదులుముస్తూరు నుంచి వచ్చి జిల్లా కార్యాలయం చుట్టూ తిరిగి వెళ్లడం జరుగుతుంది. దాదాపు 70 కిలోమీటర్లు వ్యయ ప్రయాసలు భరించి జిల్లా కార్యాలయానికి వచ్చి సమస్య చెప్పుకుందాం అంటే సూపరింటెండెంట్ ఇంజనీర్ సురేంద్ర మాత్రం చిక్కడమే లేదని రైతులు వాపోతున్నారు. అక్కడ చూస్తే ఏఈ స్పందించరు, ఇక్కడ చూస్తే సూపరింటెండెంట్ ఇంజనీర్ మాత్రం కనిపించరు. మా సమస్య ఎలా పరిష్కారం అవుతుందో? సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఇబ్బంది పడుతున్నామని రైతులు తెలిపారు. కలెక్టర్ స్పందించి తమకు న్యాయం చేయాలని, విద్యుత్ కనెక్షన్లు ఇచ్చేలా చూడాలని కోరారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి..

» మొదటి పేజీ తరువాయి

శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ఉమ్మడి అనంతపురం జిల్లాపై సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించారని, సోలార్, ఇండస్ట్రియల్ హబ్ గా జిల్లాను అభివృద్ధి చేయనున్నారని తెలిపారు.. తమ అవినీతి బాగోతాలు బట్టబయలవుతున్నాయనే జగన్ డైవర్షన్ రాజకీయాలకు తెరతీశారన్నారు. వైసీపీ హయాంలో జరిగిన అక్రమాలను బయటకు తీస్తామని, దోషులను కఠినంగా శిక్షిస్తామని మంత్రులు స్పష్టంచేశారు. జిల్లాలో పార్టీ అంతర్గత సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు వారు తెలిపారు. 2019-24లో గొల్లపల్లి రిజర్వాయర్ ను నిర్మించి, కియా మోటారు పరిశ్రమను తెచ్చి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన వ్యక్తి సీఎం చంద్రబాబు నాయుడని ఆమె తెలిపారు. మడకశిరతో పాటు సత్యసాయి జిల్లా అభివృద్ధికి తమ శాఖాపరంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, మడకశిర నియోజక వర్గంలో నాలుగు సబ్ స్టేషన్లు ప్రారంభించడంతో పాటు మరో మూడు సబ్ స్టేషన్ల ఏర్పాటుకు భూమి పూజ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు పార్థసారథి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూరారెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, సహా పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అందరి సమన్వయంతో సమగ్రాభివృద్ధి..

### కూటమినేతల క్రియాశీలక సమావేశంలో జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టిసి వరుణ్

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అందరి సమన్వయంతో కూటమి ప్రభుత్వంలో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు జనసేన పార్టీ తన వంతు క్రియాశీలక పాత్ర పోషిస్తుందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు, అహుడ చైర్మన్ టీసీ వరుణ్ అన్నారు. శుక్రవారం అనంతపురం ఆర్ అండ్ బి అతిథి గృహంలో కూటమి పార్టీల సమన్వయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇన్చార్జి మంత్రి, ఆంధ్ర ప్రదేశ్ పరిశ్రమల శాఖ మంత్రి టి జి భరత్ కు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూటమి నేతల మధ్య వివిధ అంశాలు విస్తృతస్థాయి చర్చకు వచ్చాయి. జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ మాట్లాడుతూ... పొత్తు ధర్మంలో భాగంగా కూటమి ప్రభుత్వ బలోపేతానికి ఎల్లప్పుడూ జనసేన పార్టీ కట్టుబడి ఉంటుందన్నారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలే శిరోధార్యమని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంకల్పాన్ని ప్రతిబింబించేలా జనసేన పార్టీ పనిచేస్తుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీకి సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వానికి జనసేన పార్టీ నుంచి అందిస్తున్న సహకారం పట్ల అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు హర్షం వ్యక్తం చేయడం విశేషం.



## ఘనంగా గుడ్ ఫ్రైడే పర్వదిన వేడుకలు

ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని స్థానిక సియస్ఐ టౌన్ చర్చి లో క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడే పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుభ శుక్రవారం పురస్కరించుకొని సంఘ కాపరి ఎం ప్రమీల జోసెఫ్ ఉదయం 11 గంటలకు క్రీస్తు సందేశములను క్రైస్తవులకు చదివి వినిపించారు. సంఘ కాపరి ఆదేశాను సారం క్రీస్తు సిలువపై పలికిన 7 మాటల గురించి క్రైస్తవ సోదర సోదరీమణులు ధ్యానం చేశారు. ఈ సందర్భంగా ప్రతినిధి ప్రమీల జోసెఫ్ మాట్లాడుతూ విశ్వశాంతి కోసం, ప్రేమ నిండిన సమాజ స్థాపన కోసం సిలువను మోసి, జీసస్ క్రీస్తు తన రక్తాన్ని చిందించిన రోజును శుభ శుక్రవారంగా జరుపుకుంటున్నట్లు గుర్తు చేశారు. శుభ శుక్రవారం సందర్భంగా క్రీస్తు బోధనలను, ప్రభువు లోకానికి అందించిన శాంతియుత ప్రేమ తత్వాన్ని మననం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ శాంతి మార్గాన్ని అనుసరించాలని బోధించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రసంగికులు జగదీష్, క్రైస్తవ సోదరులు ఎస్ డేవిడ్, భాస్కర్ బాబు, షాహిన్, పాల్తూరు సుధాకర్, సుజాత, చందు, జ్యోతి సల్మాన్, అంజలి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు



విడపనకల్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పాల్తూరు, హావలిగ, కొట్టాలపల్లి, విడపనకల్, ఉండబండ, గడేకల్, తదితర గ్రామాలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో ఆయా మందిరాలలో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా విడపనకల్ అంబేద్కర్ నగర్ లో ఉన్న గలీలయ ప్రార్థన మందిరం నందు పాస్టర్ డేవిడ్ ఆధ్వర్యంలో సంతోషంగా గుడ్ ఫ్రైడే వేడుకలు జరుపుకున్నారు. వచ్చిన భక్తులకు ఏసు క్రీస్తు ప్రభువు గూర్చి గుడ్ ఫ్రైడే సందేశం ఇచ్చారు. అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, భక్తాదులు, తదితరులు పాల్గొన్నారు.

## వంకపోరం భూమిపై ఆక్రమణ దారుల కన్ను

▸▸ మొదటి పేజీ తరువాయి

దీంతో కొందరు ఆ వంకపోరం భూమిని దళిత రైతును అడ్డుపెట్టుకొని అతని పేరు మీద సాగు పరిమిషన్ తెచ్చుకొని మొత్తం భూమిని తమ స్వాధీనం చేసుకొని ఆక్రమించుకో వాలని కొందరు ప్రయత్నాలు చేస్తున్నారు. రైతు దాదాపు 30 నుంచి 40 సెంట్ల లోపు ఎంత భూమిలో సాగు చేసుకుంటు న్నాడో అంత వరకు సాగు చేసుకువచ్చు... సాగు పర్మిషన్ అనుమతులు కూడా తెచ్చుకోవచ్చు.. ఎవరికి అభ్యతరం లేదు. కాని చెక్‌డ్యామ్‌ను అనుకుని ఉన్న మొత్తం వంకఫోరం భూమి 1.84 భూమిని కూడా సాగులో ఉన్నామని ఆ రైతుతో అధికారులకు అర్జీ ఇప్పించి , మొత్తం భూమి 1.84 సెంట్ల భూమికి సాగు పరిమిషన్ తెచ్చుకొని ఆక్రమించుకోవాలని గత కొన్ని సంవత్సరాలుగా కొందరు ప్రయత్నిస్తున్నారు . ఇటీవల జిల్లా కలెక్టరేట్లో స్పందనలో కూడా ఆ రైతు తో 1.84 సెంట్ల భూమిలోను సాగులో ఉన్నామని అర్జీని ఇప్పించగా, అయితే అధికారులు ఆ భూమి రస్తా భూమి అని రైతు ఆర్జిని తిరస్కరించారు. ఆ రైతుకు రెవెన్యూ అధికారులు నోటీసు కూడా అందజేశారు. అయినప్పటికీ కొందరు శతవిధాలా 1. 84 వంకపోరం భూమిని ఎలాగైనా ఆక్రమించు కోవాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగానే ఇటీవల ఆ భూమిలో రైతుతో రాత్రి రాత్రి మొక్కలు నాటించి, అధికారులు భూమిలోకి వస్తే సాగులో ఉన్నామని నమ్మించాలని ప్రయత్నిస్తున్నారు. చట్ట ప్రకారం వంకపోరం, రస్తా భూమిని ఆక్రమించు కోవడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం. భవిష్యత్తులో ఈ వంక పోరం భూమి ఎప్పటికైనా అవసరమైతే ప్రభుత్వ, గ్రామ, ప్రజల అవసరాలకు వినియోగించు కోవచ్చు. అలా కాకుండా ఆ దళిత రైతు ముసుగులో 1.84 సెంట్ల వంకపోరం భూమిని అక్రమించుకుని సాగులో లేకున్నా ఉన్నట్లు పర్మిషన్ తెచ్చుకుని కోట్ల రూపాయిలకు విక్రయించుకుని సొమ్ము చేసుకుంటే ప్రభుత్వానికి నష్టం, గోటుకూరు గ్రామానికి,ప్రజలకు అన్యాయం జరుగుతుంది. జిల్లా ఉన్నతాధి కారులు, కూడేరు మండల రెవిన్యూ అధికారులు వెంటనే స్పందించి ఆక్రమణకు గురైన వంకపోరం భూమిని పరిశీలించి, పూర్తి విచారణ జరిపించి ఆ భూమిలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు



ఏర్పాటు చేసి, ఈ సమస్యపై శాశ్వత పరిష్కారం చూపించి పుల్ స్టాప్ పెట్టాలి. లేకపోతే భవిష్యత్తులో కోట్ల రూపాయల విలువైన 1.84 సెట్ల వంకపోరం బోకు భూమినీ కబ్జాదారులు, ఆక్రమణదారుల చేతిలోకి వెళ్లిపోయా అవకాశం ఉంది.

### కళ్లెదుటే కోట్ల రూపాయల భూమి ఆక్రమిస్తుంటే మండల రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారో?

గత రెండు మూడు సంవత్సరాలుగా పై వంకపోరం భూమినీ ఆక్రమించు కొనేందుకు కొందరు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. మండల రెవెన్యూ అధికారులకు ఈ విషయం తెలిసిన కేవలం గ్రామ రెవెన్యూ అధికారులు, వీఆర్ఏల ద్వారా సదరు వ్యక్తులకు కేవలం నోటీసులు ఇచ్చి. చేతులు దులుపు కుంటున్నారు తప్ప.. ఆక్రమణకు గురవుతున్న భూమిని కాపాడలేకపో తున్నారు.. కోట్ల రూపాయల విలువైన భూమి విషయంలో మండల స్థాయి అధికారులు ఎందుకు జోక్యం చేసుకోకుండా... కేవలం కింది స్థాయి అధికారులు పంపించి... నోటీసులిచ్చి వదిలేయడం పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నేరుగా మండల స్థాయి అధికారులు ఆక్రమణ గురైన వంక పోరంబోకు భూమిని పరిశీలించి.. ఆక్రమణదారులకు కఠిన హెచ్చరికలు జారీ చేసి.. ఆ భూమిలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి స్వాధీనం చేసుకోవడంలో ఎందుకు ఇంత మీనమేషాలు లెక్కిస్తున్నారో.. అర్థం కావడం లేదు. జిల్లా ఉన్నతాధికారులు, అనంతపురం ఆర్డిఓ స్పందించి ఆక్రమణకు గురవుతున్న కోట్ల రూపాయల విలువైన వంకపోరం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఆలయ అభివృద్ధికి 28,116/-లు విరాళం

### ఇటి గౌని ప్రకాష్ కుటుంబ సభ్యులు



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలం లో ప్రసిద్ధిగాంచిన శ్రీ జోడి లింగాల సంగమేశ్వర స్వామి ఆలయా అభివృద్ధికి కూడేరు గ్రామానికి చెందిన ఈడిగ ఎర్రి స్వామి కుమారుడు ప్రకాష్ 28,166/- ఆలయ సన్నిధిలో నూతన రథ నిర్వాహకులు కరణం నాగరాజుకు నగదును అందజేశారు. ఆలయ పూజారి మహేష్ స్వామి విరాళాధాతులకు ప్రత్యేక పూజలు నిర్వహిం చి తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ.. శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి నా వంతుగా విరాళం అందజేసినట్లు తెలిపారు. ఇంకా శివ భక్తులు ఆలయంలో జరిగే అభివృద్ధి పనులలో సహాయ సహకారాలు అందించి. ఆ సంగమేశ్వర స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## పేకాట రాయుళ్లు అరెస్టు

గుత్తి, మేజర్ న్యూస్ : మండలంలోని రజాపురం గ్రామ శివారులో పేకాట అడుతున్న 5 మందిపై శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. గ్రామ సమీపంలో పేకాట అడుతున్నారన్న సమాచారంతో సిఐ వేంకటేశ్వర్లు, పోలీసు సిబ్బందితో



డాడులు నిర్వహించగా పేకాట అడుతున్న అదే గ్రామానికి చెందిన 5 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్దనున్న రూ.17000 వేలను స్వాధీనం చేసుకున్నారు. వారి పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడుల్లో ఏస్ఐ, ఏఏస్ఐ రామాంజినేయులు, హనుమంతు, సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నియంత్రణకు... అప్రమత్తతే సరైన పరిష్కార మార్గం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పరిసర ప్రాంతాలు, నివాస గృహాల్లో చిన్నపాటి నిర్లక్ష్యంతో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకునే ప్రమాదం ఉందని, అగ్ని ప్రమాదాల నియంత్రణకు అప్రమత్తతే సరైన పరిష్కార మార్గమని అగ్నిమాపక అధికారి భీమ లింగయ్య తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలు భాగంగా శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి అగ్ని ప్రమాదాల నియంత్రణపై విస్తృత అవగాహన కల్పించారు. సంబంధిత కరపత్రాలను ఆర్టీసీ సిబ్బందికి, ప్రయాణికులకు పంపిణీ చేశారు. మంటలు ఆర్పే పరికరాలపై అగ్నిమాపక అధికారి భీమ లింగయ్య అవగాహన కల్పించారు. ఆయిల్, విద్యుత్తు, గ్యాస్ తదితర ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రదర్శన రూపంలో దేశానిర్దేశం చేశారు. చిన్నపాటి నిర్లక్ష్యంతో పెద్ద ఎత్తున ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, దీంతో ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లుతుందని తెలిపారు. లోపాలు ముందుగానే గుర్తిస్తే భవిష్యత్తులో జరగబోయే ప్రమాదాలు సులువుగా నియంత్రించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్. హంపయ్య, అగ్నిమాపక సిబ్బంది, ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రెకింగ్ మాస్టర్‌కు అండగా కూటమి నాయకులు



గుత్తి, మేజర్ న్యూస్ : రష్యాలోని మౌంట్ ఎల్బ్రేస్ పర్వతాన్ని అధిరోందించడానికి వేళ్తున్నా ట్రెకింగ్ మాస్టర్ కు గుత్తి పామిడి ఇంచార్జ గుమ్మనూర్ ఈశ్వర్ అండగా నిలిచారు. మండలంలో ఇసురాళ్లపల్లి గ్రామానికి చెందిన ట్రెకింగ్ మాస్టర్ ఉపేంద్ర కు గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అదేశాల మేరకు అయన తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ రూ.30వేలు అర్థిక సాహయం అందజేశారు. అంతేకాకుండా ట్రెకింగ్ మాస్టర్ ఉపేంద్ర ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం స్థానిక ప్రభుత్వ అసుపత్రి లో రామకృష్ణ అద్వర్యంలో చేపట్టిన గర్భిణీలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అద్యుక్షుడు యంకే చౌదరి, రామకృష్ణ, పవన్, లాయర్ సోమశేఖర్ తో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి టీజీ భరత్‌ను కలసిన పుట్లూరు మండల టిడిపి నాయకులు



తాడిపత్రి మేజర్ న్యూస్: అనంతపురం జిల్లా పర్యటనలో ఉన్న జిల్లా ఇన్చార్జి మంత్రి టీజీ భరత్ ని పుట్లూరు మండల తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఫిర్యాదుచేశారు. పుట్లూరు మండలం కోమటికుంట్ల దగ్గరకు ప్రభుత్వ భూముల ఆక్రమణ మరియు సోలార్ భూములు బలవంతంగా రాపించుకోవడం జరిగింది.రస్తా దారికి గేటు వేయడం మీద జిల్లా ఆర్డీవోకి,ఎమ్మార్వో కి పలుమార్లు విజ్ఞప్తి చేసినా కూడా పట్టించుకోలేదు అని సిఎం కార్యాలయం నుంచు భూమి సర్వే చేసి విచారణ జరుపమని ఆదేశాలు జారీ చేసి 5 నెలలు కావస్తున్నా పట్టించుకోలేదు అని మంత్రి టీజీ భరత్ కి తెలిపారు.మంత్రి టీజీ భరత్ సమస్య పై స్పందిస్తూ ఆర్.డి.ఓ, మరియు ఎమ్మార్వో మీద ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళ్తానని తెలిపారు. అదే విధంగా ప్రభుత్వ భూమి ఆక్రమించిన మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మీద కఠిన చర్యలు తీసుకుంటామని తెలుపుతూ,ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వెళతానని హామీ ఇవ్వడం జరిగింది అని టిడిపి నాయకులు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, పుట్లూరు మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపయోగ ఎలక్ట్రిక్ వస్తువుల సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### - రాచానుపల్లి గ్రామంలో ప్రత్యేక కేంద్ర పరిశీలనలో ఎంపీడీవో దివాకర్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్రబి స్వచ్ఛంద కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 18, 19 తేదీలలో ప్రజల ఇళ్లల్లోనే ఎలక్ట్రిక్ వ్యర్థ వస్తువులను, పరికరాలను సేకరించడానికి పంచాయతీల్లోనే ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని... గ్రామాల్లో ప్రజలు తప్పకుండా తమ ఇళ్లలోనే వృధాగా ఉన్న ఎలక్ట్రిక్ వస్తువులను అయా కేంద్రాలలో అందజేయాలని ఎంపీడీవో దివాకర్ సూచించారు. శుక్రవారం ఆయన రాచానుపల్లి పంచాయతీలో ఆంజనేయ స్వామి గుడి వద్ద పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కేంద్రాన్ని డిప్యూటీ ఎంపీడీవో వెంకట్ నాయుడుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో దివాకర్ ప్రజలు ఇచ్చిన నిరుపయోగ ఎలక్ట్రికల్ వస్తువులను ప్రత్యేక డబ్బాలలో ఎలా వేరువేరుగా వెయ్యాలి... ఎలా సేకరించాలి... ప్రజలకు ఎలా అవగాహన కల్పించాలి... అనే అంశాలను వివరించా రు. పంచాయతీలో శుక్ర, శనివారాలలో రెండు రోజులపాటు ఈ సేకరణ కేంద్రం నిర్వహించాలని... పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు తప్పకుండా ఈ విషయంపై పంచాయతీలలో ప్రజలందరికీ వివరించి ఎలక్ట్రికల్ వ్యర్థ పరికరాలను సేకరించి... చెత్త సంపద తయారు కేంద్రాలకు తరలించాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## ములకలేడులో అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రారంభానికి చొరవ చూపండి

### - జిల్లా ఇన్చార్జి మంత్రి టీజీ భరత్ కు దళిత సంఘాల నాయకులు విజ్ఞప్తి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కళ్యాణ దుర్గం శెట్టూరు మండలం ములకలేడు గ్రామంలో సాంఘిక సంక్షేమ హాస్టల్ వసతి గృహంలో వచ్చే విద్యా సంవత్సరం లోపు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రారంభించేలా తగిన చొరవ చూపాలని జిల్లా ఇన్చార్జి మంత్రి టీజీ భరత్ కు శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో జిల్లా దళిత సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో దళితులు ఎక్కువగా ఉన్నారని, ప్రస్తుతం ఉన్న గురుకుల పాఠశాలలు సరిపోవడం లేదని, సాంఘిక సంక్షేమ హాస్టల్ లో గురుకుల పాఠశాల ఏర్పాటుకు వసతులు ఉన్నాయని.. కొన్ని మరమ్మతులు చేపడితే... వచ్చే విద్యా సంవత్సరంలో విద్య, వసతి అందించడానికి వీలుంటుందని,త్వరితగతిన గురుకుల పాఠశాల ప్రారంభిం చాలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న, ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి నాయకులు కుల్లాయప్ప, గంజి నరేష్ ,దళిత నాయకులు నరసింహులు, తూముచెర్ల చంద్రశేఖర్ తదితరులున్నారు.

# జీవితం ఎంతో విలువైనది..

**ఆత్మహత్యలతో ఆగుతున్న యువత...**

**సమస్యలను ఎదుర్కోవడంలో విఫలం**

**చిన్న సమస్యను కూడా పెద్దగా భావించి తనువు చాలిస్తున్న కిశోర కుసుమాలు..**

**ఆత్మహత్య, ఇంటి నుంచి వెళ్లిపోవడం సమస్యకు పరిష్కారం కాదని నిపుణుల సూచన**

**తల్లిదండ్రులు అప్రమత్తత ముఖ్యమని సూచన**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

జిల్లాలో ఇటీవల ఇంటర్మీడియట్ ఫలితాలు విడుదలైన మరుక్షణం నుంచి మార్కులు తక్కువ వచ్చాయని, ఫెయిల్ అయ్యామని తీవ్ర నిరాసక్తతో తమ జీవితాన్ని పణంగా పెట్టి ఆత్మహత్యలు చేసుకోవడం, ఇంటి నుంచి వెళ్లిపోవడం వంటి సంఘటనలు పెద్ద ఎత్తున చోటుచేసుకున్నాయి. వీటిని నివారించేందుకు తల్లిదండ్రులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని వారు చేసిన గారాభం పిల్లలను అత్యంత సున్నితంగా పెంచడంతో వారు కనీసం తమకు ఎదురయ్యే సమస్యను ఎదుర్కోవడంలో పూర్తిగా వైఫల్యం చెందుతున్నారు. వారు అడిగిన ప్రతి చిన్న అంశాన్ని వారికి చేరువ చేయడం ద్వారా వారికి భవిష్యత్తులో ఎదురయ్యే చిన్న ఓటమిని కూడా వారు హరించలేని పరిస్థితిలో ఉండడంతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని మానసిక వైద్య నిపుణులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. పరీక్షలో ఫెయిల్ అయిన, లవ్ ఫెయిల్యూర్ అయిన, కనీసం తన స్నేహితురాలు మాట్లాడకపోయినా ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు పెద్ద ఎత్తున చోటు చేసుకుంటున్నాయి. వాటిని నివారించేందుకు ప్రధానంగా వారిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండడం, వారికి జీవితం పట్ల ఆశలు రేకెత్తించడంతోపాటుగా వారి కోసం తమ కుటుంబం అండగా ఉంటుందనే భరోసాని అందించడం ద్వారా ఇలాంటి వ్యవహారాలను పూర్తిగా నివారించవచ్చు అని మానసిక నిపుణులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## పరీక్షలంటే భయం


ఐన్స్టీన్ లాంటి గొప్ప వ్యక్తిని పాఠశాల నుంచి బయటికి తరిమేశారు. అలాంటి వ్యక్తి బయటికి వెళ్లిన తర్వాత గొప్ప శాస్త్రవేత్తగా ఎదిగాడు. కానీ ఇక్కడ తమకు ఎదురైన ఫెయిల్యూర్ ను వారు స్వీకరించకపోవడం భవిష్యత్తులో తాము ఎదగమని భావనతో ఉండిపోవడంతో వారు తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అలా కకుండా తమకు మరో ఉన్నతమైన జీవితం ఉందనే భావన వారిలో కలిగించడం ద్వారా వారు ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు అవకాశం లభిస్తుంది. సాధారణంగా గెలుపు ఆనందాన్ని ఇస్తే, ఓటమి ఎన్నో గుణపాఠాలను నేర్పుతోందనే భావనను ప్రతి ఒక్కరూ కలిగిం చుకోవాలి. అలాంటి వారే జీవితంలో అత్యున్నత స్థాయికి చేరుతారనే భావన ను రేకెత్తించే దిశగా తల్లిదండ్రులు సన్నిహితులు స్నేహితులు వ్యవహరించడం ద్వారా వారు ఎంతో ఉన్నత స్థాయికి చేరుకుంటారు. ప్రధానంగా ఇతరులతో పోల్చడం ద్వారా తాము వారి కంటే తక్కువ అనే భావన వారిలో పెద్ద ఎత్తున కలిగించడం అత్యంత పెద్ద పొరపాటు. సాధారణంగా తల్లిదండ్రులు బంధువులు ఇతరులతో పోల్చడం ద్వారా వారిలో తమపై తమకు అనాసక్తి ఏర్పడి వారు తాము జీవితంలో అనేకంగా కోల్పోయామని భావనలో చిన్న విషయానికి కూడా ఎంతో పెద్దగా ఊహించుకొని జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. పోల్చడం మానేస్తే వారు ఉన్నతంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుంది. కుటుంబంలో ఎవరైనా ఆత్మహత్యలు చేసుకుంటే వారి ప్రభావం 70% ఉంటుందని మానసిక వైద్య నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఆ అంశానికి సంబంధించి వివరాలను ఎప్పుడు కూడా వెల్లడించకపోతే వారు ఆ దిశగా అడుగులు వేయడానికి వెనుకాడుతారు. ఇది ప్రధానంగా గమనించాల్సిన విషయం.

## సమస్యలను ఎదుర్కోవడంలో పూర్తి విఫలం

ప్రస్తుతం ఉన్న యువత తమకు ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడంలో పూర్తిగా విఫలం చెందారు. ఇందుకు ప్రధాన కారణం తల్లిదండ్రులు వారి పట్ల చూపుతున్న అతి ప్రేమ వారు అడిగిన ప్రతి చిన్న అంశాన్ని వారికి అందించడం ద్వారా వారికి కష్టం అంటే ఏమిటో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో వారు తల్లిదండ్రులు అన్ని సమకూర్చిన తమ జీవితంలో తాము సాధించుకోవాలన్న అంశం లభించకపోవడంతో వారు ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడుతున్నారు. వారిలో సమస్యను ఎదుర్కొనే సామర్థ్యం లేదు, ఓర్పు లేదు, ఓపిక లేదు, నిదానం లేవు, తల్లిదండ్రులనే తప్పు పట్టించి వారు జీవితాలను అర్ధాంతరంగా ముగిస్తున్నారు. తల్లిదండ్రులు వారికి సర్దుకునే గుణాన్ని నేర్పడంలో పూర్తిగా వెనుకబడ్డారు. దీంతో తమకు ఎదురయ్యే సమస్యలను వారు ఎదుర్కొనే పరిస్థితి కనిపించకుండా పోయింది. వారి జీవితంలో లేదు కాదు అనే విషయాలే లేకుండా అన్ని విషయాలు అవును అని చెప్పడం ద్వారా వారిలో ఇలాంటి భావనలు అధికమవుతున్నాయి.

## ప్రధానంగా ఆత్మహత్యలను నివారించేందుకు చేపట్టాల్సిన చర్యలు

ఒంటరిగా వదలకూడదు, వారి సమయాన్ని కేటాయించి వారితోనే సమయాన్ని గడపాలి. ప్రధానంగా ఆత్మహత్య చేసుకుంటారని విషయం తెలిసిన తరువాత వారికి అన్ని విధాలుగా తాము అండగా ఉంటామని భావన రేకెత్తించాలి. చివరిగా వారిని సైకియాట్రిక్ వద్దకు తీసుకువచ్చి తగిన చికిత్సలు అందించడం ద్వారా వారు కోలుకునే అవకాశం ఉంటుంది. పరిసరాలు మొబైల్స్ ప్రధానంగా ఈ అంశంలో ప్రధాన పాత్రను పోషిస్తున్నాయి. వీటిని ఎంత దూరం ఉంచితే అంత ఉపయోగకరంగా ఉంటుంది. సమస్యలు వ్యక్తిత్వం గురించి తెలుసుకొని ఎప్పటికప్పుడు వారిని అప్రమత్తం చేయడం ద్వారా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.



### ఆత్మహత్యకు ప్రధాన కారణం అవగాహన లోపం

ప్రస్తుత యువత తమకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందిన నేపథ్యంలో వారు తీవ్ర నిరాశక్త కలిగి అవగాహన లోపంతో వ్యవహరించడంతో వారు సమస్యను ఎదుర్కోవడంలో తీవ్ర ఇబ్బందులను గురిచేస్తున్నారు. దీని ద్వారా అప్పటికప్పుడు వారు నిర్ణయం తీసుకొని దాని ద్వారా ఆత్మహత్యలు చేసుకోవడం లేదా ఇంటి నుంచి వెళ్లిపోయి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్న సంఘటనలు ప్రధానంగా ప్రస్తుత సమాజంలో చోటు చేసుకుంటున్నాయి. తమకు ఎదురయ్యే చిన్న ఫెయిల్యూర్ను వారు భరించకపోవ డంతో అది వారి పట్ల ఎంతో పెద్ద తప్పిదముగా వారు భావిస్తున్నారు. ప్రధానంగా తమ జీవితంపై ఆశాభావం లేకపోవడంతో ఇలాంటి సంఘటనలు తరచూ చోటు చేసుకుం టున్నాయి. దీంతో వారు చెడు వ్యసనాలకు బానిసవ్వడం, డ్రగ్స్ తీసుకోవడం వంటి కార్యకలాపాలకు లోనవుతున్నారు.

### ఆత్మహత్య చేసుకునే ముందు ఉండే లక్షణాలు

తాను చేసే పనిమీద ఆసక్తి లేకపోవడం, బంధువులు స్నేహితులతో కనీసం కలవకపోవడం, నిద్ర లేకపోవడం, ఆకలి లేకపోవడం, ఒంటరిగా ఉండడం అదే వారి జీవితంగా భావించి దానినే ఇష్టపడ డం, నా తరువాత అయినా మీరు బాగా ఉండమని తరచుగా చెబుతూ ఉండడం. ఇలాంటి ప్రధాన లక్షణాలను వారు కనిపించేలా ప్రవర్తిస్తారు. వాటిని ఎప్పటికప్పుడు సంబంధిత కుటుంబ సభ్యులు వారి సన్నిహితులు స్నేహితులు గుర్తించడం ద్వారా వారిలో ఆశాభావాన్ని రేకెత్తించి వారిని జీవితంలో ఉన్నతంగా ఎదిగేలా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుంది.

### జీవితం చాలా గొప్పది

**డాక్టర్ వరదరాజులు**

**మానసిక వైద్య నిపుణులు, అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి**



జీవితం చాలా గొప్పదని జీవితాన్ని మధ్యలో వదిలేసుకోవడం చాలా పొరపాటు. దీంతో తల్లిదండ్రులు పిల్లల పట్ల పూర్తి అప్రమత్తంగా ఉండాలి. పరీక్ష ఫలితాలు విడుదలైన తరువాత చాలావరకు ఆత్మహత్యలు చేసుకోవడం, ఇంటి నుంచి వెళ్లిపోవడం వంటి సంఘటనలను మనం తరచూ చూస్తున్నాం. వాటిని నివారించేందుకు వారిలో ఆశాభావాన్ని రేకెత్తించి వారి జీవితం చాలా ఉన్నతమైనదని భావనను కల్పించాలి. పోల్చడం పూర్తిగా మానేయాలి. జీవితం చాలా ఉన్నతమైనదనే భావనను వారిలో కలిగించడం వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

---

# షేక్షానిపల్లిలో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు

### "నేటి దినపత్రిక సూర్య" కథనానికి స్పందన




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండలంలోని షేక్షానిపల్లి గ్రామంలో పారిశుద్ధ్యం మెరుగు చర్యలు చేపట్టారు. శుక్రవారం నేటి దినపత్రిక సూర్యలో ప్రచురించిన గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానం, పట్టించుకోని అధికార యంత్రాంగం అనే కథనానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి స్పందించారు. పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ పల్లి లింగన్న ఆధ్వర్యంలో గ్రామంలో పారిశుద్ధ్యం పనులు చేపట్టారు. స్వచ్ఛభారత్ మం డల కోఆర్డినేటర్ ఎం. జయ ప్రకాష్ గౌడ్ పారిశుద్ధ్య కార్మికుల చేత కాలు వల వెంబడి పేరుకు పోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదాన్ని తొలగించి మురుగు ప్రవాహం ముందుకు సాగేలా చర్యలు చేపట్టారు. పలు కాలనీల్లో అక్కడక్కడ దర్శనమిస్తున్న అపరిశుభ్రతను తొలగించారు. గ్రామ సచివాలయం వద్ద మురికి కాలువలను శుభ్రం చేయించారు. సర్పంచ్ పల్లి లింగన్న మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు. తమ ఇంట్లో తడి చెత్త, పొడి చెత్త పోగుచేసి పంచాయతీ కార్మికులకు అందిస్తే వారు చెత్తను సంపద సృష్టి కేంద్రానికి తరలిస్తారని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ జనార్ధన వెంకటేశ్వర స్వామి రథోత్సవం

### పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తజనం



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వెలసిన శ్రీ జనార్ధన వెంకటేశ్వర స్వామి వారి రథోత్సవం వైభవంగా, నేత్రానంద భరితంగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వాహణాధికారి అంగదాల కృష్ణయ్య ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు నరసింహమూర్తి శుక్రవారం వేకువ జామునే శ్రీదేవి భూదేవి సమేత జనార్ధన వెంకటేశ్వర స్వామికి విశిష్ట పూజలు జరిపారు. అనంతరం ఉదయం ఎనిమిది గంటల నుండి స్వామి పల్లకి సేవ, రథ హెూమం, రథ ప్రతిష్టాపన బలి, తదుపరి ఉదయం 11.40 ని.లకు పూర్ణాహుతి హెూమం నిర్వహించారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత జనార్ధన వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలు, సుగంధ పరిమళాలతో అందంగా అలంకరించి, మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్లి రథంపై కొలువు దీర్చి ప్రత్యేక పూజలు జరిపారు. తదనంతరం బలిహరణం పూజలు జరిపించి నిర్దేశిత సమయం 6 గంటలకు భక్తులు ఏడుకొండలవాడా, జనార్ధన వెంకటేశ్వర స్వామి అన్న నామస్మరణతో స్వామివారి రథాన్ని ఆలయము నుంచి గంజికుంట రహదారి క్రాస్ వరకు లాగి తిరిగి యధా స్థానానికి చేర్చారు. స్వామి దర్శనార్థం స్థానికులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు స్వామి రథంపై అరటి పళ్ళు విసిరి తమ మొక్కులు తీర్చుకున్నారు. రథోత్సవాన్ని పురస్కరించుకొని స్వామి అమ్మవార్లకు వజ్రకరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలను సమర్పించారు. గంజికుంట గ్రామానికి చెందిన భక్తుడు ఆవుల వెంకటరాముడు ఉదయం మడుగుతేరు సందర్భంగా భక్తాదులకు పానకం, వడపప్పు పంపిణీ చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి వజ్రకరూర్ మండల శాంతప్ప కుమారులు అన్నదాన వితరణ నిర్వహించారు. రథోత్సవాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉరవకొండ రూరల్ సీఐ చిన్న గౌస్ పర్యవేక్షణలో వజ్రకరూరు పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## పాస్టర్లకు గౌరవ వేతనాలు విడుదలపై హర్షం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గుడ్ ఫ్రైడే రోజునే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 8,427మంది పాస్టర్లకు కూటమి ప్రభుత్వము 2024 సంవత్సరం మే-నవంబర్ వరకు 7నెలల కాలానికి పెండింగ్లో ఉన్న గౌరవ వేతనాలకు రూ.30 కోట్లు విడుదల చేయడం హర్షనీయమని అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ రెడ్డివారి నెహెమ్యా నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ పి మార్క్, సెక్రటరీ జి ఆర్ ఆనంద్, జాయింట్ సెక్రెటరీ వి మనష్షే , ట్రెజరర్ జీవన్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్ జహంగీర్ జాషువా , పాస్టర్ లాబాను సుధాకర్, పాస్టర్ చార్లెస్ నాయక్ , పాస్టర్ విజయ్ సింహలు కూడా జిల్లా ప్రజలకు గుడ్ ఫ్రైడే పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నెల రోజులుగా నిత్యం నీటి ప్రవాహం..

### - పట్టించుకోని అధికారులు



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : అసలే వేసవి కాలం.. నీటి కోసం చాలా గ్రామాల ప్రజలు తిప్పలు పడుతున్నారు. మండల కేంద్రంలో అందుకు భిన్నంగా నెల రోజులుగా రోడ్డు పై నిత్యం నీరు పారుతుంది. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు వెళ్లే దారిలో నెల రోజులుగా పంచాయతీకి సంబంధించిన పైప్ లైన్ పగిలిపోయింది. అప్పటి నుంచి నిత్యం. రోడ్డుపై నీ నీటి ప్రవాహం కొనసాగుతోంది. రోడ్డుపై పారుతున్న నీటిని చూస్తున్న అధికారుల సైతం తమకేమీ పట్టనట్టు కార్యాలయానికి రావడం, తిరిగి వెళ్లడం జరుగుతుంది. ప్రజా నీతిని అరికట్టే వారు లేకపోవడం శోచనీయమని మండల కేంద్ర ప్రజలు తీవ్ర విమర్శలకు ఇప్పిస్తున్నారు. రోడ్డుపై నీరు పారుతున్న విషయాన్ని అధికారులకు తెలిసిన వారు సైతం పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా పగిలిన పైపులు మరమ్మతులు చేసి నీరు వృధా కాకుండా చర్యలు చేపట్టాలని మండల కేంద్ర వాసులు కోరుతున్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ప్రారంభం

### - హాజరైన పలు శాఖల మంత్రులు, ఎంపీ బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు.,మాజీ ఎమ్మెల్సీ గుండుమల



మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని మధుగిరి ప్రధాన రహదారి పక్కన శుక్రవారం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు క్యాంప్ కార్యాలయాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీసీ వెల్ఫేర్, చేనేత జోళి శాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి, ఎమ్మెల్యేలు సునీతమ్మ, పల్లె సింధూర రెడ్డి, దగ్గుపాటి వెంకటప్రసాద్, సురేంద్రబాబు, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి క్యాంపు కార్యాలయాన్ని వారు ఘనంగా ప్రారంభించారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు

రాయదుర్గం, మేజర్ న్యూస్: పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీలో ఉన్న కింగ్ ఆఫ్ షాలెమ్ క్రైస్ట్ చర్చ్ లో పాస్టర్ జె.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకుని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. ఈ సదస్సుకు తెలంగాణా హైకోర్టు న్యాయవాది మరియు మానవహక్కుల నేరనిరోధక సంస్థ చేర్మెన్ పాస్టర్ బి. రాకేష్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై ఏసుక్రీస్తు శిలువ సందేశాన్ని వినిపించారు. ఈ సదస్సులో సండే స్కూల్ పిల్లలు, మైత్రి స్త్రీలు, యువత , శిలువ గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో చర్చి అభివృద్ధి మండలి సభ్యులు రాజశేఖర్, మురళి, రామంజి, చినబాబు, రాజన్న. క్రైస్తవ సోదర, సోదరీ మణులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని బైపాస్ రోడ్డులో ఉన్న మెస్సయ్య మిరాకిల్ చర్చి, రాజీవ్ గాంధీకాలనీలో ఉన్న జీసస్ కాలింగ్ మినిస్ట్రీస్ చర్చి, నేసేపేటలో వున్న ఎప్రతా చర్చి , చర్చిఏరియాలో వున్న బాప్టిస్టు (గంటా) చర్చి, క్రిష్టియన్ బ్రదరన్ అసెంబ్లీ, గిల్గిల్ చర్చి, బిటిపి రోడ్డులోని మేరిమాత చర్చి, ఎన్టీఆర్ కాలనీలోని హెూసన్నా చర్చిలలో గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ సోదరులు భక్తిభావంతో ప్రార్థనలు చేశారు.




## లక్ష్యం ఉద్దేశం తూచ్...

# లాలిపప్‌లో లాభం ఎవరికో?

### - పచ్చదనం ఉత్తమాటేనా? - రాత్రికి రాత్రే ఏర్పాటవుతున్న డిజిటల్ బోర్డ్స్

### - అసంతృప్తిలో స్థానిక కార్పొరేటర్లు

### - టెండర్ లేకుండా అప్పగింతపై రూ. లక్షల్లో ముడుపుల ఆరోపణ



అనంతపురం, మేజర్ న్యూస్:ఇది వ్యక్తి స్వార్థమా..సంస్థ స్వార్థమా.. నిధుల కేటాయింపు రోడ్డు ఏర్పాటుకు సంబంధించిన లక్ష్యం ఉద్దేశం తూచ్ మనిపించారు. అసలే ఆ ప్రాంతంలో చూద్దామన్నా కనుచూప మేరలో పచ్చదనం లేదు. ఇది గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆ ప్రాంతానికి కాసింతైనా స్వచ్ఛమైన గాలి అందించాలనే ఉద్దేశంతో ఎన్ క్యాప్( జాతీయ స్వచ్ఛమైన గాలి కార్యక్రమం) కింద రూ, 1కోటి98 లక్షల నిధులను మంజూరు చేసింది. ఆ నిధుల కేటాయింపు పనులకు సంబంధించి 10-02-2024న అట్టహాసంగా అప్పటి ప్రజాప్రతినిధులు సూర్య నగర్ సిమెంట్ రోడ్డుకు ప్రారంభోత్సవం కూడా చేశారు. అయితే కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఉద్దేశాన్ని నీరుగార్చారు. ఏం జరిగిందో ఏ పాటి డీల్ కుదిరిందో గానీ అక్కడున్న ఆ డివైడర్లలో రాత్రికి రాత్రే లాలీపాప్ ప్రకటన బోర్డులు ఏర్పాటు అవుతు న్నాయి. అది కూడా ఎలాంటి టెండర్ నిర్వ హించకుండా ఓ ముఖ్య నేత ఆ సంబంధిత కంపెనీ వారితో మొ త్తం వ్యవహారం చక్కబెట్టారని తెలిసిం ది. ఇదే విషయంపై అనంత పాలకవర్గంలో చర్చ జోరుగా నడుస్తోం ది. రూ. లక్షల్లో ము డుపులు అందుకునీ పచ్చదనానికి చరమ గీతం పాడడమే కాకుం డా కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధుల లక్ష్యాన్ని నీరుగార్చారన్న బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి.




ఎన్ క్యాప్ నిధులతో ఏర్పాటు చేసినట్లుగా చూపుతున్న శిలాఫలకం



లాలీపాప్ ప్రకటన బోర్డులు రాత్రికి రాత్రే ఇలా

## డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య వివరణ అవసరమైతే ధర్నా చేపడతా..

### - డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య



ప్రభుత్వ నిబంధనల విరుద్ధంగా లక్ష్యం ఉద్దేశం నీరుగార్చి ప్రజలకు ఉపయోగపడని విధంగా ఎవరు వ్యవహరించినా ప్రజల తరఫున ధర్నాకు కూడా సిద్ధమవుతామని, మొదట అధికారులకు మరోసారి గుర్తు చేసి, అప్పటికి స్పందించని పక్షంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసిన తర్వాత అదే ప్రాంతంలో ఆందోళనకు దిగుతామని ఈ సందర్భంగా ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## పంట రుణాల రెన్యూవల్ కష్టాలే కష్టాలు..

### - ఇన్సూరెన్స్ ప్రీమియం రైతులపై భారం మోపిన కూటమి ప్రభుత్వం

### - వడ్డీతో పాటు , ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించాలని రైతులకు బ్యాంకులు హుకుం జారీ

అమడగూరు, మేజర్ న్యూస్ : కరువు రక్కసితో కూరకు పోయిన రైతన్నను ఆదుకో వాలని ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతు సంక్షేమ దృష్ట్యా వివిధ బ్యాం కులలో తీసుకున్న పంట రుణాలను లక్ష రూపాయల వరకు వడ్డీ లేకుండా బ్యాం కులు పంట రుణాలు అందించేవారు. అప్పటి ప్రభుత్వం జగనన్న రైతులను ఆదుకునేందుకు లక్ష రూపాయలు తీసు కున్న రైతులకు బ్యాంకులకు వడ్డీ చెల్లించి రైతులను ఆదుకునేవారు. అంతేగాక వివిధ బ్యాంకులలో రైతులు తీసుకున్న రుణాలను రెన్యువల్ చేసేందుకు అప్పటి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇన్సూరెన్స్ ప్రీమి యం ప్రతి రైతుకు ఎకరాకు 800 చెల్లించేవారు . పంట రుణాలు రెన్యువల్ రైతుల క్రమం తప్పకుండా పంట రుణాలు రెన్యువల్ చేసుకునేవారు .దాంతో ప్రతి సంవత్సరం పంట నష్టపోయిన ప్రతి రైతుకు పంటల బీమా తో పాటు, (ఇన్సూరెన్స్) అధిక మొత్తంలో వచ్చేది. అయితే తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే లక్ష రూపాయలు లోపు తీసుకొని రైతులకు వడ్డీ మాఫీ ఎగా నామం పెట్టింది. అంతటితో అగాకుం డా రైతుల పాలిట పిడుగలా పంట రుణాలు తీసుకున్న ప్రతి రైతు ఇన్సూరెన్స్ ప్రభుత్వం చెల్లించకుం డా రైతులపైనే ఎకరాకు 800 నుంచి 1200 దాకా భారం మోపింది. ప్రతి రైతు సగటున 5వేల నుంచి 6000 దాకా



పంట రుణాలు రుణాలు రెన్యువల్ చేసేందుకు అధిక భారం పడుతుంది. గత ప్రభుత్వం హయాంలో ప్రతి రైతు ఎంతో సంతోషం గా ప్రతి సంవత్సరం పంట రుణాలు రెన్యువల్ చేసుకునేవారు. అయితే తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన వెంటనే రైతుల కష్టాలు మొదలయ్యాయి. ఓ పక్క రైతు భరోసా, పంట నష్ట పరిహారం అందుక రైతులు ఇబ్బంది పడుతుంటే పంట రుణాలు రెన్యువల్ భారం రైతుల పాలిట శాపంగా మారింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, రైతు సంఘాలు రైతుల కష్టాలను గుర్తించి పంట రుణాలను రెన్యువల్ చేసేందుకు పంట నష్టపరిహారంతో పాటు, ఇన్సూరెన్స్, పావలా వడ్డీ, ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి రైతన్నలను ఆదుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

# హక్కుల సాధనకోసం.. ఐక్యతను చాటుదాం

**-చట్టసభల్లో బీసీల గళం విప్పిన మహనీయుడు ఎన్టీఆర్.**
**-రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్**
**-మన పోరాటాలే మనలో ఆత్మస్థైర్యాన్ని పెంచుతుంది**
**-కదిరి ఎమ్మెల్యే కందికుంట**




**ధర్మవరం మేజర్ న్యూస్:** హక్కుల సాధన కోసం ఐక్యతను చాటుదామని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని పోలా పంక్షన్హాల్లో మహిళా బీసీసంఘం రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమితులైన జయశ్రీ సన్మాన సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, బీసీసంఘం రాష్ట్ర అధ్యక్షుడు శంకరరావు, విశ్రాంత ఐఏఎస్ ఆఫీసర్ చిరంజీవి, రాష్ట్రనాయకులు క్రాంతి కుమార్, జిల్లా అధ్యక్షుడు నామాలశంకర్. ఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతంకాటమయ్య, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్ మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు తదితరులు హాజరయ్యారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ..... హక్కుల సాధన కోసం ప్రతి ఒక్క బీసీ ఐక్యత చేద్దామన్నారు. సంక్షేమ పథకాలలో అధిక శాతం బీసీలకే అందుతుందన్నారు. బ్యాంకులలో రుణాలు కూడా బీసీలకే ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.... పోరాటాలు కొద్దికొద్దిగా ఆత్మస్థైర్యాన్ని ఇస్తాయన్నారు. బీసీలంతా ఏకమైతేనే ఏ సమస్య అయినా సాధించుకోవచ్చు అన్నారు. ప్రభుత్వాలు, పార్టీలతో పనిలేదు మీరు చేసే కృషితోనే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. బీసీ సంఘం మహిళ రాష్ట్ర అధ్యక్షురాలుగా జయశ్రీ ఎంపిక కావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుటుంబ సాధికారిక ప్రక్రియను పూర్తి చేయండి

**-సీఎంఆర్ఎఫ్ చెక్కులను**
**పంపిణీ చేస్తున్న నియోజకవర్గ అబ్జర్వర్ నాగేంద్రప్రసాద్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గంలో టీడీపీ నేతృత్వంలో నియామకం జరుగుతున్న కుటుంబ సాధికారిక సారధి ఎంపిక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని నియోజకవర్గ అబ్జర్వరా నాగేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారంస్థానిక గాంధీనగర్ టీడీపీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు సూచనల మేరకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పార్టీలో ఏ స్థాయిలో పదవులు పొందాలన్నా అదే విధంగా నామినేటెడ్ పదవులు పొందాలన్నా కచ్చితంగా కుటుంబ సాధికారిక సారధిగా నమోదు అయి ఉండాలన్నారు. ఈనెల 24వ తేదీలోగా కుటుంబం సాధికారిక సారధి ప్రక్రియను నియోజకవర్గంలో పూర్తి చేయాలన్నారు. అనంతరం ముగ్గురికి రూ 94,398 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, నియోజకవర్గం క్లస్టర్ ఇంచార్జ్ చింతలపల్లి మహేష్ చౌదరి, నాయకులు ఫణి కుమార్, పురుషోత్తం గౌడ్, మేకల రామాంజనేయులు, పోతుకుంట లక్ష్మన్న, చింతపులుసు పెద్దన్న, అత్తర్ రహీం భాష, కేశగాల శీన, అడ్డ మహేష్, జింకల రాజన్న, పూజ మొబైల్స్ సాయి, తోట నారాయణస్వామి పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



**పరిగి మేజర్ న్యూస్:**మండలంలోని నరసాపురం గ్రామ0లో శుక్రవారం గుడ్ ఫ్రైడే భక్తిశ్రద్ధలతో క్రైస్తవులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి బహుజన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు శివరామకృష్ణ రామాంజనేయులు నరసింహ నరసప్ప హాజరయ్యారు. అదేవిధంగా బహుజన చైతన్య వేదిక నరేష్ జన్మదిన వేడుకలు గుడ్ ఫ్రైడే సందర్భంగా ఇంటి దగ్గర ఏర్పాటు చేసిన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో క్రైస్తవ సోదరులు క్రైస్తవ ఆరాధకులు, అధిక సంఖ్యలో క్రైస్తవ కలిసి నరేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు పాల్గొన్నారు.

## హిందూపురంలో నేడు విద్యుత్ అంతరాయం

**హిందూపురం మేజర్ న్యూస్:-** స్థానిక మున్సిపల్ పరిధిలోని రహమత్పూర్ సర్కిల్ , సిపిఐ కాలనీ ,సిల్క్ కాలనీ,నూరు కాలనీ , పాండురంగ నగర్ , నంది సర్కిల్ ,శ్రీ కంఠపురం,మోడల్ కాలనీ వరకు, డిబి కాలనీ, డి ఆర్ కాలనీ ,లక్ష్మి పురం మరియు రైల్వేస్టేషన్ రోడ్ 11 కేవీ లైన్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుండి 02 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం ఉందున కావున వినియోగదారుల సహకరించాలని హిందూపురం విద్యుత్ శాఖ అధికారి ఏ డిఈ నాగన్న శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

## కాలి బూడిదైన మొక్కజొన్న పంట

**- ఆదుకోవాలని వేడుకుంటున్న బాధిత రైతు**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రెండుమూడు రోజుల్లో కోయాల్సిన మొక్కజొన్న పంట శుక్రవారం కాలిబూడిదై పోవడంతో ఆర్థిక కష్టాల్లో కూరుకు పోయిన అన్నదాత ఆందోళనకు గురయ్యారు. మండలంలోని డి.కొండాపురం గ్రామానికి చెందిన బెస్త మల్లేశప్ప కుమారుడు బెస్త ఈరణ్ణ తనకున్న వ్యవసాయ తోటలో రెండు ఎకరాలు మొక్కజొన్న పంటను సాగు చేశాడు. రెండు రోజుల్లో మొక్కజొన్న మిషన్ కు వేయాలని నిశ్చయించుకున్నాడు. ఇంతలోనే చేతికొచ్చిన పంట నోటికి రాకుండా కాలి బుగ్గికావడంతో ఆయన ఆవేదనకు గురయ్యాడు. పంటదగ్ధమైన సంఘటపై ఆయన వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. శుక్రవారం ఉదయం 10 గంటల వరకు పొలంలో ఉండి ఇంటికి వచ్చాను. నేను ఇంటికి వచ్చిన తరువాత పక్కపొలానికి చెందిన దుబ్బారి పల్లి రామాంజినేయులు పొలంలోకి వెళ్లి తన పొలంలో ఎండిపోయిన కంకికి నిప్పు పెట్టాడు. ఆ మంటలు పక్కనున్న మా పంటకు వ్యాపించి పూర్తిగా కాలిపోయినట్లు తెలిపారు. కావున రెవెన్యూ, వ్యవసాయాధికారులు పొలాన్ని సందర్శించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి, నాకు న్యాయం చేయాలని ఆయన అధికారులను కోరారు.

## ఓబులాపురం మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని ఓబులాపురం గ్రామ సమీపంలో వెలిసిన మహాలక్ష్మి అమ్మవారు శుక్రవారం సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు ఉదయం కుంకుమార్చన, గంగపూజ, గోపూజ, విశేష పుష్పాలంకరణ, ప్రత్యేక హోమాలు నిర్వహించినట్లు ఆలయ ఆశ్రమ అధిపతి రఘు ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం భక్తులు అమ్మవారుకు మొక్కులు తీర్చుకున్నారు.

## మహిళపై కేసు నమోదు చేసిన ఎక్సైజ్ పోలీసులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోగల ధర్మవరం మండలంలోని నేలకోట తండా ఓబుల్ నాయన పల్లి తండా గ్రామాలలో నాటు సారాయిపై ధర్మవరం ఎక్సైజ్ సిఐ చంద్రమణి దాడులను నిర్వహించారు. ఈ దాడులలో నేలకోట తండాలో కత్రోత్ దుంది భాయ్ అనే మహిళ దగ్గర రెండు లీటర్ల నాటు సారాయి దొరకడంతో ఆమెపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని సీఐ తెలిపారు. అదేవిధంగా ఓబులాయనపల్లి తండా కొండ ప్రాంతంలో 120 లీటర్ల నాటు సారాయి తయారీకి ఉపయోగపడే పులియబెట్టిన వాసులు ధ్వంసం చేసి ఓబులాయనిపల్లికి చెందిన కిరణ్ నాయకులు ఇన్వాల్వ్ చేసి కేసు కట్టడం జరిగిందని తెలిపారు. అలాగే గ్రామాలలో ప్రజలకు నాటు సారా పై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఎక్సైజ్ సూపరిండెంట్ గోవిందా నాయక్, అనంతపురం ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్, పుట్టపర్తి ఈఎస్టిఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్, సికేపల్లి ఎక్సైజ్ చప్పిన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ చాంద్ బాషా సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల నివారణపై పెట్రోల్ బంక్ సిబ్బందికి అవగాహన

**-అగ్నిమాపక అధికారి యు రాజు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉం డాలని, అగ్నిమాపక ప్రమాదాలు వాటి నివారణ పై పెట్రోల్ బంక్ సిబ్బందికి అవగా హన కార్యక్రమాన్ని నిర్వహిం చడం జరిగిందని అగ్నిమాపక అధికారి యు. రాజు తెలిపారు. ఈ సందర్భంగా నాలుగవ రోజు అగ్నిమాపక అధికారి రాజు ఆధ్వర్యంలో పట్టణంలోని హెచ్ పి పెట్రోల్ బంకు, మామిళ్ళపల్లి క్రాస్ సమీపంలో గల కెఎఫ్సి పుడ్ ప్లాజా నందు నందు అగ్ని ప్రమాదాల నివారణలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి డెమో ద్వారా చూపించడం జరిగింది. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు విలువైన వస్తువులు గూర్చి సమయాన్ని వృధా చేసుకోకుండా వాటి కొరకై తిరిగి లోనికి ప్రవేశించరాదని తెలిపారు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే పట్టణ అగ్నిమాపక కేంద్రానికి గాని 101కు సమాచారాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన అఒపా అధ్యక్షునిగా ఇనుగూరు సుజన్ కుమార్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని అవోపా యూనిట్ కార్యాలయము, విజయలక్ష్మి ఆయుర్వేద క్లినిక్ లో నూతన కమిటీ ఎంపిక జరిగింది. ఈ కమిటీలో నూతన అధ్యక్షునిగా ఇనుగూరు సుజన్ కుమార్ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అనంతరం శ్రీ సత్య సాయి జిల్లా ఇన్చార్జ్ అన్నా లక్ష్మీనారాయణ, ధర్మవరం యూనిట్ అధ్యక్షులు డాక్టర్ సిబా నగేష్ గుప్తా మాట్లాడుతూ అవోపా కమిటీ అభివృద్ధికి నూతన అధ్యక్షులు కృషి ఎంతో అవసరం ఉందని తెలిపారు. ఈ కమిటీ 2025-2027 వరకు కొనసాగుతుందని తెలిపారు. తదుపరి విలువైన వ్యక్తిగత సలహాలను ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకుమాను హరి, ఓ.వి. ప్రసాద్, జీఎస్టి అకౌంటెంట్ ప్రసాద్, ఫార్మసిస్ట్ భాస్కర్, హేమంత్ కుమార్, డాక్టర్ వేణుగోపాల్, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులకు ఘన స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే



అమరాపురం మేజర్ న్యూస్ : మడకశిర నియోజక వర్గంలో నూతనంగా నిర్మించబడిన విద్యుత్ సబ్ స్టేషన్లను నూతనంగా ప్రారంభించడానికి విచ్చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,టీజీ భరత్,లను మడకశిర నియోజకవర్గ మాజీ టిడిపి ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్న మర్యాదపూర్వకంగా కలిసి వారికి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మాజీ,ఎమ్మెల్యేతో పాటు టిడిపి యువ నాయకుడు డాక్టర్ ఎమ్,ఈ,సునీల్ కుమార్,మరియు టిడిపి, సీనియర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో గోసంరక్షణ శాలలో ఘోరాలు

## – శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డే అంజనప్ప



హిందూపురం మేజర్ న్యూస్: – వైసిపి ప్రభుత్వ హయాంలో టీటీడీ గోసంరక్షణ శాలల్లో జరిగిన ఘోరాలు అన్నీఇన్నీ కావని శ్రీ సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్డే అంజనప్ప పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చనిపోయిన ఆవులు, దూడలను నిర్దాక్షణంగా చెత్తబుట్టల్లో పారేశారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలాచోట్ల గోవులు లేకుండానే దాణా కొనుగోలు అంటూ భారీ ఎత్తున అవినీతి చేసి బొక్కి తిన్నారని ఆరోంపించారు. గోవులకు నాసిరకం దాణా తో పాటు కాలం చెల్లిన మందులు ఇచ్చి నోరులేని మూగజీ వాల ప్రాణాలను బలి తీసుకున్నారని పేర్కొన్నారు. సామాన్య భక్తులకు దేవుడి దర్శన భాగ్యం కలగనీయ కుండా చేసి బ్రోకర్ల తో కలిసి దోచు కున్నారని ఒందుయ్యబట్టారు.

# విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికులకు సంస్థలోనే ఉపాధి కల్పించండి..

## – విద్యుత్ శాఖ మంత్రికి వినతి పత్రం అందించిన మీటర్ రీడర్స్



మడకశిర మేజర్ న్యూస్:సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం లో నూతనంగా నిర్మించిన 33/11కె,వి, విద్యుత్ సబ్ స్టేషన్ లను ప్రారంభించడానికి విచ్చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కు విద్యుత్ శాఖ సంస్థలో మీటర్ రీడర్స్ గా పనిచేస్తున్న కార్మికులు అందరూ కలిసి వారి సమస్యలకు సంబంధించిన వినతి పత్రాన్ని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి కి అందజేశారు.ఈ సందర్భంగా విద్యుత్ శాఖ మీటర్ రీడర్ కార్మికులు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక సంస్థ రీఛార్జి స్మార్ట్ మీటర్లను అమర్చడం వల్ల విద్యుత్ సంస్థలో మీటర్ రీడర్స్ గా పనిచేస్తున్న కార్మికులకు ఉపాధి కోల్పోవలసిన పరిస్థితి , కుటుంబ పోషణ భారమవడంతో పాటు పలు రకాల సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది అందువలన సంస్థలోనే ఉపాధి కల్పించి ఎస్కో అకౌంట్ ద్వారా వేతనాలు చెల్లించాలని సత్యసాయి జిల్లాలోని కాంట్రాక్టర్ రెండు మూడు నెలల తరబడి అయినా కూడా ఇంతవరకు జీతాలు ఇవ్వడం లేదు ఈ సమస్యలపై వెంటనే స్పందించి మా సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మీటర్ రీడర్స్ కోశాధికారి సలీం భాష,బి,దస్తగిరి,బాబా,మడకశిర మీటర్ రీడర్స్ అధ్యక్షులు, లోకేష్,మహబూబ్ బాషా,కిషోర్ నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

# గౌకనపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో క్షుద్ర పూజలు

## – గుప్తనిధుల కోసమేనని గ్రామస్తుల అనుమానం

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని గౌకన పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు, చేతబడి చేయడం జరిగింది. శుక్రవారం పాఠశాలకు సెలవు కావడంతో ఉదయం 11 గంటల కు అటుగా వెళుతున్న గ్రామస్తులు గమనించి బిజెపి నాయకులు షేక్ సమీవుల్లా, ఎన్ పి కుంట పోలీసు వారికి సమాచారం చేరవేశారు. సదరు విషయంపై విద్యార్థులు, తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు.గ్రామంలో ఎన్నడూ లేని విధంగా ఇలా జరగడంతో గ్రామస్తులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పూర్వం



ఈ ప్రాంగణంలో కోట ఉండడంతో గుప్త నిధులు కోసమే ఇది చేసి ఉంటారని గ్రామస్తులు అనుమా నిస్తున్నారు. బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సమీవుల్లా మాట్లాడుతూ ఈ విషయంపై పోలీసు వారు విచారణ చేసి సంబంధిత వ్యక్తులపై తగు చర్యలు తీసుకొని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, అలాగే భయభ్రాంతులకు గురవుతున్న గ్రామ ప్రజలకు మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించాలని కోరారు.

# వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ

## – పెద్ద ఎత్తున పాల్గొన్న ముస్లింలు

హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలో శుక్రవారం ముస్లింలు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల సవరించిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ముస్లిం సంఘాలు నిరసన ప్రదర్శనకు పిలుపునిచ్చారు. దీంతో పట్టణం పరిసర ప్రాంతాల నుంచి ముస్లింలు వేలాది గా తరలివచ్చి చేతికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నల్ల జెండాలు జాతీయ జెండాలతో నిరసన వ్యక్తం చేస్తూ వక్ఫ్ సవరణ బిల్లు వెంటనే రద్దు చేయాలని సద్భవన కూడలి నుంచి గురునాథ్ సర్కిల్ వరకు అక్కడి నుంచి అంబేద్కర్ కూడా భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు అడిగిన ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం దువ నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి వైకాపా జిల్లా అధ్యక్షురాలు



ఉషశ్రీ చరణ్, నాయకులు నవీన్ నిచ్చల్, నియోజకవర్గ సమన్వయకర్త దీపిక, వేణు రెడ్డి, మధుమతి తదితరులు హాజరై నిరసనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఏఎస్పి ఇలియాస్ భాష ఆధ్వర్యంలో డీఎస్పీ మహేష్ సిఐలు వందలాది మంది పోలీసులతో బందోబస్తు కట్టుదిట్టంగా నిర్వహించారు.

# మంత్రి టి.జి. భరత్‌ను కలిసిన సుధాకర్



శింగనమల,మేజర్ న్యూస్ :అనంతపురం జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర పరిశ్రమ, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెస్సింగ్ శాఖా మంత్రివర్యులు శ్రీ టిజి భరత్ ని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో శింగనమల మండల టిడిపి నాయకులు చిన్నజలాలపురం సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిసి,పుష్పగుచ్ఛం అందజేశారు.

# యేసయ్య చూపిన మార్గంలో పయనించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: దేవుడు యేసయ్య చూపిన సన్మార్గంలో ప్రపంచ మానవాళి పయనించాలని క్రీస్తు విశ్వాసుల సంఘం ఆధ్వర్యంలో శుభ శుక్రవార సందర్భంగా భక్తులను ద్దేశించి పాస్టర్ నతానియెల్ ప్రసంగించారు. యేసు క్రీస్తు ఈ లోకంలో జీవించిన కాలంలో ఆయన చేసిన అద్భుత కార్యాలను ఆయన వివరించారు.శాంతియుత సమాజం కోసం, సన్మార్గ జీవనాన్ని మానవ ప్రపంచానికి తెలియచేయడం కోసం శిలువనెక్కి క్రీస్తు తన రక్తాన్ని చిందించిన రోజు గుడ్ ఫ్రైడే అన్నారు. ఈ సందర్భంగా క్రీస్తు బోధనలను మననం చేసుకుంటూ ఆయన మార్గంలో పయనించాలని కోరారు. ఈ ప్రార్థనా కార్యక్రమాలలో సంఘ సభ్యులు జయపాల్, జాషువా, జోయెల్, రమణయ్య, జాన్,పేతురు, లాజర్, సొలొమోను, సిండియన్, నేహమ్యా, అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతి గ్రామం సిపిఎం శాఖ కార్యదర్శిగా ప్రమీల



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని ప్రశాంతి గ్రామం సిపిఎం కార్యదర్శిగా ప్రమీలను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వద్ద 10 మందితో సిపిఎం పార్టీ యాజలరీ శాఖ సమావేశం నిర్వహించి, ఈ శాఖలో మిగతా 9 మంది ఏకగ్రీవంగా సూపర్ స్పెషాలిటీ యాజ్యులరీ శాఖ కార్యదర్శిగా ప్రమీల ని ఎన్నుకున్నారు. ఈ యాజిలరీ శాఖ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పట్టణ కార్యదర్శి బ్యాల్ల అంజి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి సాకే వెంకటేష్ హాజరయ్యారు, ఈ సందర్భంగా ప్రమీల మాట్లాడుతూ సిపిఎం పార్టీ నాకు ఇచ్చిన ఈ పదవికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, పార్టీ కోసం ,సంఘం కోసం పని చేస్తానని , నన్ను నమ్మి కార్యదర్శిగా చేసిన సిపిఎం నాయకులకి కృతజ్ఞతలుతెలిపారు. ప్రశాంతి గ్రామం లో సిపిఎం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జారీపై సంబరాలు



కదిరి టౌన్, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ జీవో చేయడంపై శుక్రవారం ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎం ఈ ఎఫ్ నాయకులు కదిరి పట్టణంలో సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు. 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో మాదిగ జాతి ఆకాంక్ష నెరవేరిందని, జాతి హక్కులు ఆత్మగౌరవం కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అందించిన విజయమని ఆయనకు కృతజ్ఞతలు తెలుపు తున్నట్లు పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్డినెన్స్ తీసు కొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బీజేపీ నేతలకు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జాతీయ నాయకులు ఆనంద్, జిల్లా అధ్యక్షులు నాగేంద్రనాథ్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పలక నాగరాజు, సీనియర్ నాయకులు జయరాం, శ్రీనివాసులు చిన్న పయ్య, నాగప్ప, ఆదినారాయణ, విశ్వనాథ్, గుండ్రాళ్ల నాగరాజు , నరసింహులు, జయరాం, గంగాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఒరిగిపోతున్న విద్యుత్ స్తంభం..

## – అధికారులకు తెలిపినా

## పట్టించుకోలేదంటూ వీధివాసుల ఆరోపణ

కదిరి టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని పోలీస్ లైన్ నందు ఇనుప విద్యుత్ స్తంభం ఒరిగిపోతుంది. నిత్యం వాహన రాకపోకలు, పట్టణ వాసులు రద్దీగా ఉండే ఆ ప్రాంతంలో విద్యుత్ స్తంభం ఒరిగిన కారణంగా ఎప్పుడు హఠాత్తుగా కింద పడుతుందోనని అక్కడ వాసులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ స్తంభం ఒరిగిపోయిన విషయం ను విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్, ఏఈలకు తెలిపిన వారు పట్టించుకో లేదని అక్కడి వాసుల వాపోతున్నారు. విద్యుత్ స్తంభం పూర్తిగా వరిగిపోక ముందే విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని అతని వాసులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా విద్యుత్ ఏ ఈ స్పందించి విద్యుత్ స్తంభాన్ని మార్చాలని అక్కడ వాసులు డిమాండ్ చేస్తున్నారు.అలాగే విద్యుత్



స్తంభానికి ఏర్పాటు చేసిన విద్యుత్ వైర్లు ఎక్కువగా ఉన్నాయని, కిందనే విద్యుత్ వైర్లు ఉండడంతో పెద్ద పెద్ద వాహనాలు వస్తే వాటికి తగులుతున్నాయని వైర్లను సైతం పైకి లాగాలని కోరుతున్నారు.

# అభివృద్ధి కోసం పనిచేస్తున్నాం..

**- ప్రజారోగ్యానికే తొలి ప్రాధాన్యత - కుల , మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలు**

**- రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి - రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్నామని , ప్రజాసమస్యలపై తక్షణమే స్పందిస్తూ పరిష్కరింపజేస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రిగారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ పేదలు, మధ్య తరగతి ప్రజలు అనారోగ్యం బారిన పడినప్పుడు వారిపై భారంగా మారుతున్న వైద్య ఖర్చులు మేము గమనిస్తున్నాం. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటివరకు రూ. 1.95 కోట్లకు పైగా, తాజాగా మరో రూ. 42 లక్షలు కలిపి మొత్తం రూ. 2.37 కోట్లు ప్రజలకు అందించటం జరిగింది. ఇది గత 10 నెలల్లో అభివృద్ధి పథంలో సాధించిన మైలురాయి. పేదలకు ఉచితంగా, నాణ్యమైన వైద్యం అందించేందుకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ముందస్తుగా ఆసుపత్రుల్లో చికిత్స పొందేలా ప్రోత్సహించడమే మా లక్ష్యం. అలాగే, ఎల్ ఓ సీ ద్వారా కూడా నిధుల మంజూరును వేగవంతం చేస్తున్నామన్నారు. మతం, కులం, రాజకీయ



పార్టీలకు సంబంధం లేదు. ప్రజల అవసరాలే మాకు ప్రాముఖ్యం. పేదలు ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, తక్షణమే మా కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. రెవెన్యూ సమస్యల విషయంలో రాష్ట్ర స్థాయిలో చర్చలు జరుగుతున్నాయన్నారు. భూముల పేరు మార్పులు, వెబ్‌ల్యాండ్ సమస్యలు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఉన్నాం. పరిష్కారానికి సమయం పట్టవచ్చు, తమ దృష్టికి వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరిస్తాం అన్నారు.

**మౌలిక సదుపాయాల కల్పనలో కూడా..**

100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పూర్తయి త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నాం. 10 పడకల డయాలసిస్ సెంటర్ ప్రారంభానికి సన్నాహాలు జరుగుతున్నాయన్నారు. 4 ఎకరాల్లో ఎలక్ట్రిక్ మహాప్రస్థానం నిర్మాణం ప్రారంభం. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, షెడ్లు, బీసీ రుణాల అమలుకు ప్రత్యేక కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి కిసాన్ ద్వారా రైతులకు సోలార్ విద్యుత్, సాగునీటి పథకాలు. ఎక్స్టెండెడ్ మున్సిపల్ ఏరియాల్లో రోడ్లు, లైట్లు, తదితర అవసరాలపై ప్రత్యేక దృష్టి. ఫైనాన్షియల్ స్థిరత్వం ఏర్పడుతున్నందున, గత 20%-%30 ఏళ్లుగా చెల్లించని పరిహారాలను కూడా త్వరలో చెల్లించే ప్రక్రియ వేగవంతం చేస్తున్నాం.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అంబటి అరుణశ్రీ, జెడ్పీ మాజీ చైర్మన్ చిగిచెర్ల ఓబిరెడ్డి, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేస్, అంబటి సతీష్, కంచం లీలావతి, గిర్రాజ్ నగేష్, శ్యామ్ రావు, ఎర్రజోడు లోకేష్, మైనార్టీ నాయకులు కృష్ణాపురం జమీర్, వీర నారప్ప, పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# సింహ వాహనంపై శ్రీ చౌడేశ్వరి దేవి

అమడగూరు ,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు సింహ వాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మ వారిని ప్రత్యేక వాహనంలో అలంకరించారు.ఆలయ ధర్మకర్త పొట్టా పురుషోత్తం రెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. సింహ వాహన కార్యక్రమాన్ని కొలిమిరాల్లపల్లి కి చెందిన దివంగత భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఉత్సవ కార్యనిర్వాహకులు గా వ్యవహరించారు.మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాస దీక్షతో శ్రీ చౌడేశ్వరి దేవికి జ్యోతులు, బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం చౌడేశ్వరి దేవి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక పల్లకిలో పూలు, విద్యుత్ లైట్లతో అలంకరించారు. అమ్మవారు భక్తులకు సింహ వాహనంపై దర్శనం ఇచ్చింది.ఈ సందర్భంగా చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామస్తులు భక్తుల కోసం ఆర్కెస్ట్రా , చెక్కభజన, కోలాటం వేసి వేసి భక్తి పాటలు, సినిమా పాటలతో భక్తులను హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజ్ చేయండి

**- మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు వినతి పత్రం**



మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలో ని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం వద్ద శుక్రవారం విద్యుత్ సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారు విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని అదేవిధంగా విద్యుత్ కార్మికులకు రావాల్సినటువంటి వేతన సవరణ జరిగినటువంటి ఏరియర్స్ త్వరగా ఇప్పించాలని వారు వినతి పత్రం ద్వారా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను విన్నవించారు. అదేవిధంగా రాష్ట్రంలో విద్యుత్ రంగంలో పనిచేస్తున్న 26 వేలకు పైబడి ఉన్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను త్వరగా పరిష్కరించాలని యూనియన్ నాయకులు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగార్జున డిస్కౌంట్ సెక్రటరీ అమర్నాథ్ రెడ్డి స్టేట్ కమ్యూనికేషన్ సెక్రెటరీ కేజీ వెంకటేష్, డివిజన్ ప్రెసిడెంట్ హరి ప్రసాద్ నాయక్, సబ్ డివిజన్ కన్వీనర్ నరసింహమూర్తి, సెక్రెటరీ రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యుత్ సబ్ స్టేషన్‌ల ప్రారంభోత్సవం

**- హాజరైన మంత్రులు, ఎమ్మెల్యేలు**

మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని వైబిహళ్లి, గుండుమల, కదిరేపల్లి గ్రామాలలో నూతనంగా ఏర్పాటుచేసిన సబ్ స్టేషన్ల ప్రారంభోత్సవ కార్యక్రమం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, రాష్ట్ర జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ హాజరయ్యారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రులు, బి.కె పార్థసారథి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి నూతన విద్యుత్ సబ్ స్టేషన్లను ఘనంగా ప్రారంభించారు.



## చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు స్పెషల్ డ్రైవ్

**స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన జిల్లా ఎస్పీ వి.రత్న**



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకు గురువారం రాత్రి 9:00 నుండి 11:00 గంటల వరకు జిల్లావ్యాప్తంగా ఆకస్మిక వాహన తనిఖీలు, జిల్లా పోలీస్ అధికారులు నిర్వహించారు. ఈ వాహనాల తనిఖీలు జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు,వారి స్టేషన్ పరిధిలో గల ముఖ్య కూడళ్ల వద్ద అధికారులు వారి సిబ్బందితో ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. గంజాయి ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, మద్యం సేవించి వాహనం నడపడం, నిర్లక్ష్యంగా డ్రైవింగ్, అధిక లోడ్ ఉన్న వాహనాలు, వాహన రికార్డుల పరిశీలన, పెండింగ్ చలాన్లు తదితర చట్ట వ్యతిరేక కార్యక్రమాలు అరికట్టే చర్యల్లో భాగంగా తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ వి.రత్న పుట్టపర్తి రూరల్ పరిధిలోని జగరాజు పల్లి ప్రధాన రహదారి వద్ద నిర్వహిస్తున్న వాహన తనిఖీ లలో స్వయంగా పాల్గొని గురువారం రాత్రి 9 గంటల నుండి 11 గంటల వరకు, వచ్చే ,పోయే వాహనాలు ఆపి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా సబ్ డివిజన్ అధికారులు స్వయంగా తనిఖీలు చేపట్టారు. ఎస్.హెచ్.ఓలు, సీఐలు తమ పరిధిలో స్పెషల్ డ్రైవ్‌ను అమలు చేస్తూ, చట్టవ్యతిరేక కార్యకలాపాలను అడ్డుకట్ట వేసి నిర్మూలించేం దుకు కృషి చేస్తున్నారు. ఎస్పీ తో పాటు, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, ఏఆర్‌డి ఎస్‌పి శ్రీనివాసులు, సిఐ సురేష్, రూరల్ ఎస్సై లింగన్న, ఏ ఆర్, ఆర్ ఐ మహేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గిన్నిస్ రికార్డ్ విజేతలకు ఘన సన్మానం

**-భవిష్యత్తులో మరిన్ని గొప్ప అవకాశాలు కల్పిస్తాము**
**-సర్టిఫికెట్ మెడల్స్ ప్రధానోత్సవం లో సత్య కుమార్ యాదవ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం నాట్య కళాకారులు గిన్నిస్ రికార్డులు విజేతలుగా నిలవడం ఎంతో ఆనందంగా ఉందని ఆరోగ్యశాఖ మంత్రి సతీష్ కుమార్ యాదవ్ చేస్తున్నారు. ధర్మవరం ఎన్డీఏ కార్యాలయం లో ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సత్య కుమార్ శుక్రవారం ధర్మవరం శ్రీ లలిత నాట్య కళా నికేతన్ నాట్య గురువులు బాబు బాలాజీ, కమల బాలాజీ రామ లాలిత్య శిష్య బృందం హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం లో 2023 లో జరిగిన కూచిపూడి మహా బృంద నాట్యం లో పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన 12 మందికి మంత్రి వారి చేతుల మీదుగా అందరికి గిన్నీస్ సర్టిఫికెట్స్, మెడల్స్,అందచేసి శాలువాలు కప్పి అందరినీ సన్మానించారు.గురువు బాబు బాలాజీ నీ వారి కృషిని కొనియాడారు.12 మంది వారి సమక్షం లో కూచిపూడి ఝూనుత శబ్దం అనే నాట్యాన్ని ప్రదర్శించారు.నాట్యం చేసిన కళాకారులను ఎంతగానో ప్రశంసించారు.మీ వల్ల ధర్మవరం నియోజక వర్గం కి మంచి పేరు,గుర్తింపు వచ్చిందని ప్రశంసించి,భవిష్యత్తు లో ఇంకా మంచి అవకాశాలు కల్పిస్తానని ఆశీర్వదించారు.ఇంతటి మహా అవకాశం ఇచ్చి తమ శిష్యులను సన్మానించి నందుకు గురువు బాబు బాలాజీ, రామ లాలిత్య తమ ఆనందాన్ని ,మంత్రిగారికి ధన్యవాదములు తెలియ చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అంబటి అరుణశ్రీ, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేస్, అంబటి సతీష్, గిర్రాజ్ నగేష్, మైనార్టీ నాయకులు కృష్ణాపురం జమీర్, వీర నారప్ప, చిగిచెర్ల ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా

# శ్రీ గంగమ్మ, మల్యాలమ్మ తల్లి జాతర మహోత్సవం





**-108 మంది బాల,బాలికలచే కలశాలతో ఊరేగింపు..**
**-అనంతరం పురోహితులచే హోమం, ప్రత్యేక పూజలు..**

**బుక్కపట్నం మేజర్ న్యూస్** బుక్కపట్నం మండలం జానకంపల్లిలో శ్రీ గంగమ్మ, మల్యాలమ్మ అమ్మవార్ల జాతర మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూజారి దివాకర్ ఆధ్వర్యంలో బుక్కపట్నం మండల కేంద్రంలో ఉన్న శ్రీసాయి మంజునాథ ఎస్టేట్ లోని అక్కమ్మ గార్ల బావి వద్ద ఉదయం 7 గంటలకే ఈ వేడుక మొదలైంది. పూజారి దివాకర్ కుటుంబ సభ్యులు యలవగంప ఎత్తుకుని,108 మంది బాల,బాలికలు, మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి,గంగతో నింపిన మట్టి కలశాలను దాదాపు బుక్కపట్నం నుంచి జానకంపల్లి మీదుగా పుట్టికిరెడ్డిపల్లి (సుమారు 6 కిలోమీటర్లు) వరకు ఉరుము,వాయిద్యాల నడుమ కాలినడకన మోసి అమ్మవారికి గంగాభిషేకం చేశారు. ఈ వేడుకలో ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం బ్రాహ్మణ పురోహితులచే గంగాభిషేకం, కుంకుమార్చన, హోమం జరిపించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా పూజారి దివాకర్ మాట్లాడుతూ..ప్రతి ఏటా ఈ వేడుక నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇక్కడ ఉన్న అమ్మవార్లు భక్తులు కోరిన కోర్కెలు తీర్చడం జరుగు తోం దని, ఆ నమ్మకం తోనే భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించు కోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వందల సంఖ్యలో విచ్చేసిన భక్తులందరికీ తీర్థ,ప్రసాదాలు అందజేసి,అన్నదానం చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా రాత్రి అమ్మవారి విగ్రహాలను పురవీధుల గుండా ఊరేగింపు చేశామన్నారు.



# ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక

**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పలక ఆంజనేయులు, ఎంఇఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర నాథ్, స్థానిక సీనియర్ నాయకుల ఆధ్వ ర్యంలో ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీని ఎంపిక చేయడం జరిగింది. అధ్యక్షులుగా.. అచ్చుక్కగారి రామాంజనేయులు,ఉపాధ్యక్షులుగా బడిశం అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, కోశాధికారిగా, కొత్త మారప్ప లతో పాటు మరికొంత మందిని కార్యవర్గ సభ్యులుగా, అదేవిధంగా మండల సోషల్ మీడియా కన్వీనర్ గా, కత్తి ఆనం దులను చేసినట్లు తెలిపారు. తమ మీద నమ్మకంతో తమకు బాధ్యతను అప్పగించిన రాష్ట్ర, జిల్లా, నాయకులు అనుగుణంగా జాతి నిర్మాణం కోసం పనిచేస్తామని నూతన కార్యవర్గం తెలిపారు. తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎర్ర దొడ్డప్ప, అంజనప్ప, శ్రీనివాసులు, రామకృష్ణ,



పలక గంగన్న, అక్కులప్ప, భావన, ఎం ఈ ఎఫ్ నాయకులు, నరసింహులు, రామంజి, కత్తి లక్ష్మీనారాయణ, తో పాటు పలువురు ఉన్నారు ఉన్నారు.

## మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలిని సన్మానించిన తొగటవీర క్షత్రియులు

**-పూల మాలలు వేసి అభినందించిన సిసి హరిదాస్**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా సంక్షేమ సంఘం మహిళా అద్యక్షురాలిగా సంకారపు జయశ్రీ ని ఓటమి ప్రభుత్వం నియమించింది. శుక్రవారం ధర్మవరంలోని పోలా కన్వేన్షన్ హాలులో ఆమెను సన్మానించారు. మంత్రి సత్యకుమార్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, సోమందేపల్లి మండల తొగటవీర క్షత్రీయ సంఘం అద్యక్షులు, మాస్టర్ వీవర్ సిసి హరిదాస్ నేసే కులస్థులు సంకారపు జయశ్రీ ని సన్మానించారు. దుశ్శాలువాతో ఆమెను సన్మానించి, ప్రత్యేక పూల మాలలతో సత్కారించారు. జయశ్రీ సిసి హరిదాస్ తో మాట్లాడుతు మీ ప్రేమ ఆప్యాయత వెల కట్టలేనివని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిసిల సంక్షేమం కోసం పాటు పడుదామని, చేనేత వ్యవస్థకు పూర్వ వైభవం తెసుకురావడానికి మీ వంతు సహాయ సాకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పూజారి ఈశ్వరయ్య, జయరాములు, అమర్నాథ్, శ్రీనాథ్, ఎంపిటిసి పూజారి జగదీష్, రంగన గోపాల్, గట్టు మహేంద్ర, ఈశ్వర్, పల్లా నరసింహ, అనిల్, గణేషు, పూజారి మనోహరు తదితరులు పాల్గొన్నారు.

# జీవనశైలి కారణంగా లివర్ సమస్యలు

**- ఏప్రిల్ 19న అంతర్జాతీయ లివర్ దినోత్సవం**

**- డాక్టర్ ఎన్. మహమ్మద్ షాహిద్ కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, జిఐ ఆంకాలజీ, అడ్వాన్స్డ్ సర్జన్ కిమ్స్ సవీర, అనంతపురం**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** మారుతున్న జీవనశైలిలో భాగంగా అనేక రకాలైన ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. ఆహారపు అలవాట్లు ముఖ్యంగా లివర్ ప్రభావం చూపుతాయి. ప్రజల్లో అవగాహన పెంచడానికి ఏప్రిల్ 19న లివర్ దినోత్సవం నిర్వహిస్తారు. ఇటీవల కాలంలో అనంతపురం జిల్లా వ్యాప్తంగా చూస్తున్న నివేదికల ప్రకారం లివర్ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారిని ఎక్కువగా చూస్తున్నం. ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ వంటివి ఎక్కువగా తీసుకుంటున్నారు. అలాగే మద్యం అతిగా తీసుకోవడం వల్ల లివర్ చెడిపోయే ప్రమాదం ఉంది. ఈ వేసవి జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. మనం తీసుకునే ఆహారాలపై నియంత్రణ అనేది కచ్చితంగా ఉండాలి. అలాంటప్పుడే మనం ఆరోగ్యంగా ఉండడలం.

### లక్షణాలు కనిపించవు

ప్రారంభదశలో లక్షణాలు కనిపించకపోవడం వల్ల, పెద్ద సంఖ్యలో రోగులు లివర్ సిర్రోసిస్, కాలేయ క్యాన్సర్‌కు గురవుతున్నారు. జంక్ ఫుడ్, పదే పదే వేడిచేసిన నూనెలో వేయించిన వంటకాలు, ప్రిజర్వేటివ్స్, కార్బోనేటేడ్ డ్రింక్స్ కాలేయ వ్యాధులకు కారణమవుతు న్నాయి. భారత్ లోని ప్రతి 10 మంది పెద్దలలో ఒకరు కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఇందులో దాదాపు 60 శాతం మంది రోగులు నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ వ్యాధితో బాధపడు తున్నారు. ప్రారంభ దశలో వ్యాధి లక్షణాలు కనిపించకపోవడం వల్లి తీవ్రమైన ఇన్ఫెక్షన్లకు గురవుతున్నారు.

### ఫ్యాటీ లివర్

ఊబకాయం, అధిక కొలెస్ట్రాల్, రక్తపోటు, ట్రైగ్లిజరైడ్స్ ,మధుమేహం ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ ముఖ్యమైన కారకాలు. తినే ఆహారంలో అధిక కొవ్వును తీసుకుంటే, అది కాలేయంలో పేరుకుపోవడం ప్రారంభమ వుతుంది. తద్వారా అది వాస్తుంది. దీనిని ఫ్యాటీ లివర్ అంటారు.

### కాలేయ (లివర్) వైఫల్యం

కాలేయం కొత్త కణాలను సృష్టించడం ద్వారా స్వయంగా మరమ్మత్తు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కానీ అలవాట్లు మెరుగుపడకపోతే, దెబ్బతిన్న కణాల సంఖ్య పెరుగుతుంది. ఈ పరిస్థితిని లివర్ సిర్రోసిస్ అంటే కాలేయ వైఫల్యం అంటారు. ఆహార పదార్థాల రుచిని పెంచడానికి అజినోమాటో, ఎక్కువ సమయం నిల్వ ఉంచేందుకు వేసే ప్రిజర్వేటివ్స్, అందంగా కనిపించేందుకు కృత్రిమ రంగులు, అదే నూనెను పదే పదే వేడి చేసి తయారుచేసే వంటకాలు కాలేయ క్యాన్సర్ ముప్పును పెంచుతున్నాయి.

### వ్యాధులు రాకుండా ఉండాలంటే ఏంచేయాలి?

అదనపు కార్బోహైడ్రేట్లు, అదనపు కొవ్వు, జంక్ ఫుడ్, కార్బోనేటేడ్ శీతల పానీయాలు తీసుకోవద్దు. తృణధాన్యాలు, చిక్కుళ్ళు, గింజలు, బీన్స్, తాజా పండ్లు, ఆకుపచ్చ కూరగాయలు, ఆలివ్ నూనె, సుగంధ ద్రవ్యాలు, మూలికలు వంటి ఎక్కువ ప్రోటీన్లను తినండి. వారానికి ఐదు రోజులు 40 నిమిషాలు నడవాలి. తద్వారా శరీరంలో కొవ్వు పెరగదు.



## బడుగు, బలహీన వర్గాల పోరాటానికి వందేళ్లు

### – సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవప్ప

రాయదుర్గం, మేజర్ న్యూస్: ప్రజా శ్రేయస్సు దృష్ట్యా పేద బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తున్న సీపీఐ పార్టీ ఆవిర్భవించి వందేళ్లు అయిందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవప్ప అన్నారు. పట్టణంలోని షాదిమహల్లో సీపీఐ తాలూకా కార్యదర్శి నాగార్జున అధ్యక్షతన శుక్రవారం జరిగిన సీపీఐ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీఐ జెండాను ఆవిష్కరించి గౌరవవందనం గావించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం ఉద్యమాలు చేపడుతూ అట్టడుగు వర్గాల శ్రేయస్సు కోసం సీపీఐ పోరాడుతుందన్నారు. అనంతరం నియోజకవర్గంలోని మండలాలకు నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఇందులో రాయదుర్గం సీపీఐ పట్టణ కార్యదర్శిగా రవీంద్ర , సహాయ కార్యదర్శిగా శంకర్ తో పాటు 9 మంది సభ్యులు, గుమ్మగట్ట మండల కార్యదర్శిగా తిప్పేస్వామి, సహాయకార్యదర్శిగా రామాంజినేయులతో పాటు 9 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా కణేకల్లు, హీరేహాళ్ , బొమ్మనహాళ్ మండలాల కమిటీలను కూడా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొట్రేష్, కోశాధికారి ఆంజనేయులు, మొలకాల్మూరు కార్యదర్శి జాఫర్, రాయదుర్గం మండల కార్యదర్శి దురుగన్న, కణేకల్లు మండ కార్యదర్శి గౌస్ పీరా, డి.హీరేహాళ్ కార్యదర్శి హనుమంతు, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శర్మాస్, రాయదుర్గం నియోజకవర్గ అధ్యక్షులు నరసింహులు, తిప్పేస్వామి, మహిళా సమైక్య అధ్యక్షురాలు అబుదాబి, కార్మీక సంఘం అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

## బడవాండ్లపల్లిలో జూదరుల అరెస్ట్

నల్లమాడ, మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించడంతో అందులో భాగంగానే శుక్రవారం మండలంలోని నల్లమాడ పంచాయతీ పరిధి లోని బడవాండ్లపల్లి గ్రామ శివారులో ఊర్ల బావి వద్ద పేకాట ఆడుతున్న జూదరు లను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 51, 520 రూపాయలు నగదును, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి నట్లు సీఐ నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నల్లమాడ సర్కిల్ పరిధిలోని అసాంఘిక కార్యకలాపాలు తలపెట్టిన, ప్రేరేపించిన, పేకాట, అక్రమ మద్యం, మట్కా వంటి కార్యక్రమాలను నిర్వహించే వారిపై ఉక్కు పాదం మోపుతామన్నారు. వీటిని ప్రోత్సహించిన వారిని ఆడించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మండలం లో ఎక్కడైనా పేకాట మట్కా ఇతర అసాంఘిక కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని తెలిసిన వెంటనే అటువంటి వారిపై సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. అందుకోసం ప్రజలు వీటిని అరికట్టేందుకు సహకరించాలని కోరారు.

## నేడు బీఎస్ఎన్ఎల్లో వినియోగదారుల సేవా శిబిరం

హిందూపురం మేజర్ న్యూస్: భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్(బీఎస్ఎన్ఎల్) వినియోగదారుల సమస్యల పరిష్కార శిబిరం శనివారం నిర్వహించనున్నారు. ఈ మేరకు బీఎస్ఎన్ఎల్ డివిజనల్ ఇంజినీర్ రిజ్వాన్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కస్టమర్ సర్వీస్ మాసంలో భాగంగా హిందూపురం ఎస్ వి డి రోడ్లో ఉన్న టెలిఫోన్ భవనంలో ఉదయం 10:30 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ శిబిరం జరగనుంది. ఈ సందర్భంగా వినియోగదారులు మొబైల్ సిమ్ సేవలు, ఎఫ్టీటీహెచ్(ఫైబర్ ఇం టర్నెట్), ఇతర సేవలకు సంబంధించిన సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవచ్చు.

## శ్రీహరికోటను సందర్శించిన మండల విద్యార్థులు



పరిగి మేజర్ న్యూస్: మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థినులు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజ్ఞాన యాత్ర లో భాగంగా శ్రీహరి కోట అంతరిక్ష పరిశోధన కేంద్రాన్ని శాస్త్ర, సాంకేతిక రంగాలలో సందర్శించారు. ఉపాధ్యాయ బృందం విద్యార్థినిలు తమదైన ప్రతిభ ను కనబరచి, అటువైపుగా పరిశోధనలు చేసి మానవుడు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు పరిష్కారం అందించే దిశగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినులను ప్రోత్సాహించే దిశగా శ్రీ సత్య సాయి జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేసిన విజ్ఞానయాత్రకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిగి మండలం విద్యార్థినులు ఎంపికయ్యారు. నవ్య సేవ మందిర్ శ్రీహరికోట అంతరిక్ష పరిశోధన కేంద్రం ను సందర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయలు విద్యార్థినీలు పాల్గొన్నారు.

## మతోన్మాద వ్యతిరేక పోరాటమే జార్జిరెడ్డికి నిజమైన నివాళి

### – పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి




**హిందూపురం మేజర్ న్యూస్:** – మతోన్మాద వ్యతిరేక పోరాటమే జార్జిరెడ్డి కి నిజమైన నివాళి అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి బాబావలి పిలుపునిచ్చారు. పట్టణంలో ఉన్న సువర్ణ భారతి కళాశాలలో శుక్రవారం కామ్రేడ్ జార్జిరెడ్డి 53 వ వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది. అనంతరం చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పీ డీ ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నిర్మాత ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి అని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సాధారణ విద్యార్థిగా వచ్చి, అక్కడ జరుగుతున్న దౌర్జన్యాలకు ఎదురు నిలిచి విద్యార్థులందరికీ అండగా నిలిచిన జార్జిరెడ్డి నేటి విద్యార్థిలోకానికి దిక్సూచి అని అన్నారు. విద్యార్థి ఉద్యమంలో ప్రగతిశీల ఆలోచనలతో, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం గళం ఎత్తి, వారితో మమేకమై ఉస్మానియా విశ్వవిద్యాలయ కేంద్రంగా విద్యారంగ సమస్యలపై, విద్యార్థి హక్కులకై, విద్యార్థులపై చేస్తున్న మూకదాడులపై తిరుగుబాటు చేసిన విద్యార్థి నాయకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి అని, జార్జిరెడ్డి ఏ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాడో వారే నేడు పాలకులుగా మారి దేశంలో అరాచక పాలన చేస్తూ, దేశాన్ని విధ్వంసం చేసే విధంగా సంస్కరణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశంలోని విద్యారంగాన్ని విధ్వంసం చేయడానికి నూతన జాతీయ విద్యా విధానం 2020 ని తీసుకొచ్చారనీ, దేశంలో మోడీషా సాగిస్తున్న అరాచక పాలనకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తకే ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు హామీలు ఇచ్చి నేడు హామీల అమలు చేయడంలో విఫలం చెందిందని అన్నారు. యువ గళం పాదయాత్రలో పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేస్తా అని చెప్పి నేడు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 3600 కోట్ల ఫీజులు బకాయిలను విడుదల చేయాలి. తల్లికి వందనం పథకం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాటాలు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు నాగేంద్ర, రాజ, మహేష్, హర్ష కుమార్, దిలీప్ పాల్గొన్నారు.

## 21న కష్టజీవుల పాదయాత్రను జయప్రదం చేయండి

### – ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి. కేశవరెడ్డి పిలుపు




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఉపాధి భృతిగా ప్రతికూలికి ఏడాదికి రూ 12 వేలు అందించాలని వివిధ డిమాండ్ల సాధన కోసం ఈనెల 21న కష్ట జీవుల పాదయాత్ర ను జయప్రదం చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బి కేశవరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 20 తేదీ నుంచి ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీలకు రూ. 37 కోట్లు ఉన్న బకాయిలను చెల్లించాలన్నారు. ఉపాధి హామీ చట్టంలో ఉన్న సమ్మర్ అలవెన్స్ 2021 నవంబర్ నుంచి ఇవ్వడం లేదన్నారు. ఉపాధి హామీ సమ్మర్ అలవెన్స్ పునరుద్ధరణ చేయాలన్నారు. 100 రోజులు పూర్తి చేసుకున్న ప్రతి కూలీకి పనిముట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తదితర డిమాండ్ల సాధన కోసం ఈనెల 21న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కష్టజీవుల పాదయాత్రను స్థానిక నార్పల మండలం బండ్లపల్లి గ్రామం నుంచి ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఈనెల 22న సాయంత్రం 4.30 గంటలకు కృష్ణ కళామందిర్లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహిస్తున్న కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ ఏఐసీసీ ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రాంభూపాల్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్, వ్యవసాయ కార్మికుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, రాష్ట్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్, పుట్టపర్తి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య పాల్గొంటారన్నారు. ఈ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్. నాగరాజు, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డి పెద్దయ్య, గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు వైవి రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరేష్ పాల్గొన్నారు.

## నిరుపయోగ ఎలక్ట్రిక్ వస్తువులను ప్రత్యేక కేంద్రాల్లో అందజేయండి

### – పాపంపేట పంచాయతీలో ప్రజలకు అవగాహన కల్పించిన ఎంపీడీవో దివాకర్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రజలు తమ ఇళ్లలోని.. నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రిక్ వస్తువులను... ఎక్కడపడితే అక్కడ పడేయకుండా... రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీల్లో నేడు, రేపు స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్న కేంద్రాలలో అందజేయాలని అనంతపురం రూరల్ ఎంపీడీవో దివాకర్ తెలియజేశారు. శుక్రవారం అనంతపురం రూరల్ మండలం ఏ .నారాయణపురం గ్రామపంచా యతీలోని పాపంపేటలో ప్రజల నుంచి ఎలక్ట్రిక్ వస్తువుల సేకరణ కోసం పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కేంద్రాన్ని ఎంపీడీవో దివాకర్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్రంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక డబ్బాలలో... ప్రజలు తమ ఇళ్లల్లోనే నిరుపయోగ ఎలక్ట్రిక్ వస్తువులను... ముఖ్యంగా.. విద్యుత్ వైర్లు.. పనిచేయని కంప్యూటర్లు... టీవీలు.. ఫ్యాన్లు... కూలర్లు.. తదితర ఎలక్ట్రిక్ వస్తువులను అందజేస్తే... వాటిని పంచాయతీ సిబ్బంది వేరువేరుగా ప్రత్యేక డబ్బాలలో వేసుకొని... చెత్త సంపద కేంద్రాలకు తరలించడం జరుగుతుందని తెలిపారు. చెత్త సంపద కేంద్రాలలో ఎలక్ట్రిక్ వస్తువులను హానికరమైన వాటిని తొలగించి.. రీసైక్లింగ్ చేయడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. తప్పకుండా గ్రామపం చాయతీలో ప్రజలు... తమ ఇళ్లల్లోనే.. నిరుపయోగంగా ఉన్న ఎలక్ట్రిక్ వస్తువులను.. పంచాయతీలో ఏర్పాటు చేయనున్న ప్రత్యేక కేంద్రాల్లో అందజేసి... ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వర్ణాంధ్రబి స్వచ్ఛ్ ఆంధ్ర సాధనకు సహకారం అందించాలని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో పాపంపేట పంచాయతీ సచివాలయ ఉద్యోగులు, పాశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు జయప్రదం చేయండి

**– ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి**

హిందూపురం మేజర్ న్యూస్: కడపలో ఏప్రిల్ 26, 27,28 తేదీలలో జరిగే ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి విద్యా, వైజ్ఞానిక ,రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని శుక్రవారం స్థానిక పట్టణం లోని బాల యేసు డిగ్రీ కళాశాల నందు కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యువగలం పాదయాత్రలో నారా లోకేష్ గారు విద్యార్థులకు హామీలు ఇచ్చి ఎనిమిది నెలల గడుస్తున్నా హామీలు అమలు చేయకుండా గాలికి వదిలేసారని మండిపడ్డారు జీవో నెంబర్ 77 పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ ప్రతి విద్యార్థికి తల్లికి వందనం హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యారంగంలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడిచిన పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ 3580 కోట్ల బకాయిలు విడుదల చేయలేదని మండిపడ్డారు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో విద్యను అభ్యసిస్తున్న



విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.. ఈ రాజకీయ శిక్షణ తరగతులు విద్యార్థులను రాజకీయంగా సైతాంతికంగా ఎదగడానికి రాష్ట్రంలో పేరుగాంచిన మంచి ప్రొఫెసర్ల చేత శిక్షణ తరగతులు బోధించబడుతుందని తెలిపారు ఈ శిక్షణా తరగతులలో విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చర్చించి భవిష్యత్తు కార్య చరణకు శ్రీకరం చుడుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమ రూప కల్పన చేస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకటేష్ ,అమర్నాథ్, సతీష్, అభిరామ్, ప్రభాకర్ ,సతీష్, గౌతం ,వినోద్ తదితరులు పాల్గొన్నారు.